జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 14 నవంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 247 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: చతుర్ది - 20:44:09 వరకు నక్షత్రంమూల - 17:17:38 వరకు కరణంవణిజ - 07:25:49 వరకు, విష్టి - 20:44:09 వరకు పక్షంశుక్ల యోగంధృతి - 29:22:30 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

రైల్వే రిజర్వేషన్ లో పాత విధానం రద్దు

బెర్తుల ఖరారులో కీలక మార్పులు!?

న్యూఢిల్లీ, నవంబర్ 13(ప్రజాజ్యోతి): రైల్వే శాఖ ప్రయాణీకులకు బిగ్ అప్డేట్. దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న రైల్వే రిజర్వేషన్ వ్యవస్థలో కీలక మార్పులకు రంగం సిద్ధం అవుతోంది. వెయిటింగ్ లిస్టులో ఉన్న టికెట్లు రైలు బయల్దేరే సమయం వరకు

మిగతా 2లో..

భారత్‌కు ఇంకా పూర్తి ఆహార భద్రత రాలేదు

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ లాహిరి

న్యూఢిల్లీ, నవంబర్ 13(ప్రజాజ్యోతి): వివిధ ఆహార ఉత్పత్తుల సరఫరా విషయంలో భారత్ బహుశా ఇప్పటికీ పూర్తి భద్రతను సాధించలేదని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ లాహిరి పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్న దేశంగా భారత్ ఉండటమే ఇందుకు ప్రధాన

మిగతా 2లో..



సమ్మిట్‌పై రాజకీయం

- అధికార విపక్షాల విమర్శాప్రతివిమర్శలు
- భారత వ్యతిరేక సమ్మిట్: కిషన్ రెడ్డి
- రాహుల్‌గాంధీ పర్యటన ఎందుకోసం?
- హైడ్రా ఇళ్లు కూలుస్తుంటే నిద్రపోయారా?
- రాహుల్ పర్యటనపై కేటీఆర్ ప్రశ్నల వర్షం
- సమ్మిట్‌ను చూసి ఓర్వలేకపోతున్నారు
- ప్రజాస్వామ్యం కోసమే భారత్ సమ్మిట్
- సమాజం, శాంతి కోసమే జరుపుతున్నాం
- ప్రతిపక్షాల విమర్శలకు కాంగ్రెస్ కౌంటర్

హైదరాబాద్, నవంబర్ 13(ప్రజాజ్యోతి): తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ హైదరాబాద్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. హెచ్ఐసీసీ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న భారత్ సమ్మిట్‌లో 70 దేశాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ ప్రతినిధులతో చర్చలు నిర్వహించనున్నారు. భారత్ సమ్మిట్‌లో తెలంగాణ రైజింగ్ థీమ్‌తో ప్రత్యేక సెషన్లు ఏర్పాట్లు చేశారు. ఫ్యూచర్ సిటీ, పట్టణీకరణపై చర్చలతోపాటు.. ఆర్థిక న్యాయం సామాజిక న్యాయం, సంక్షేమ విధానాలపై చర్చలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణలో పెట్టుబడులు, ప్రపంచ దౌత్య సంబంధాలు, గ్లోబల్ సౌత్ సహకారంపై అలాగే.. ఏఐ, క్లౌడ్ క్యాపిటలిజం, కొత్త ఆర్థిక ఒప్పందంపై వరుస చర్చలు జరగనున్నాయి. భారత్ సమ్మిట్‌లో

మిగతా 12లో..



భారత్ సమ్మిట్-2026 ప్రారంభం

తొలిరోజు కార్యక్రమాలు విజయవంతం

దేశవిదేశాల నుంచి వచ్చిన నిపుణులు

హైదరాబాద్, నవంబర్ 13(ప్రజాజ్యోతి): ప్రపంచ రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిణామాలపై చర్చించేందుకు హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్-2026 తొలిరోజు కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయి. హైదరాబాద్ హైటెక్స్‌లో తెలంగాణ రైజింగ్ ఇతివృత్తంగా నాలుగు కీలక ప్యానల్ చర్చలు జరిగాయి. పట్టణీకరణ, ఫ్యూచర్ సిటీ, ఆర్థిక న్యాయం, సామాజిక న్యాయం, సంక్షేమ విధానాలపై దేశవిదేశాల నుంచి వచ్చిన ప్రముఖులు, నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, సామాజిక సమానత్వం, సంక్షేమ పథకాల అమలుపై ప్రధానంగా చర్చ సాగింది.ఫోర్జింగ్ ఏ న్యూ వరల్డ్' ఇతివృత్తంతో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్- 2026

మిగతా 12లో..

పెట్టుబడులు ఆహ్వానించడమే లక్ష్యం

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను ఎవరైనా ట్యాప్ చేసుకున్నా ఎలాంటి ఇబ్బంది లేదని తేల్చి చెప్పారు. తన ఫోన్‌లో ఏదైనా వినొచ్చని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ త్వరలోనే ముగుస్తుందని.. ఈ కేసులో సంచలన విషయాలు బయటకు వస్తాయని తెలిపారు. భారత్ సమ్మిట్‌కు విదేశీ ప్రతినిధుల రాకను కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనను బీజేపీ నేతలు వ్యతిరేకించడంపై ప్రశ్నలు సంధించారు.



3 ట్రిలియన్ల డాలర్ల ఎకానమీయే మా లక్ష్యం
అభివృద్ధిని వ్యతిరేకిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్
సమిట్‌ను విపక్షాలు గుడ్డిగా వ్యతిరేఖిస్తున్నాయి
బీఆర్ఎస్, బీజేపీ కూడబలుక్కొని దుష్ప్రచారం
భారత్ సమిట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
నిధులు దుర్వినియోగం పేరుతో ఆరోపణలు
రాహుల్ ప్రధాని అవుతారని బీజేపీ భయం
నా మాటలు ఎవరైనా విన్నా ఇబ్బంది లేదు
ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పూర్తి కావొచ్చింది
త్వరలో కేసులో కీలక పరిణామాలు ఉంటాయి
గిగ్ వర్కర్స్ చట్టం త్వరలో అమలు చేస్తాం
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 13(ప్రజాజ్యోతి): 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ వాతావరణం పెట్టుబడులకు అనుకూలంగా ఉందని, ఇందులో భాగంగానే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించబోతున్నామని వెల్లడించారు. ఈ సమ్మిట్‌కు సన్నాహకంగా ఇప్పటికే ఢిల్లీతో పాటు పలు ప్రాంతాల్లో కర్టెన్ రైజర్ కార్యక్రమాలు నిర్వహించామని, త్వరలోనే ముంబై, అహ్మదాబాద్ నగరాల్లోనూ నిర్వహిస్తామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పూర్తి కావొచ్చిందని, ఈ కేసులో త్వరలోనే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్ చేసినా తనకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఫోన్ ట్యాప్ చేసి తన మాటలు ఏమైనా వినొచ్చు అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'భారత్ సమ్మిట్' ద్వారా తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతమని ప్రపంచానికి తెలియజేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న భారత్ సమ్మిట్‌కు 70 దేశాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరవుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివిధ రంగాల్లో ఉన్నత హోదాల్లో ఉన్న

మిగతా 2లో..

నేడు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ..

గిగ్ వర్కర్ల సంక్షేమ పథకం ప్రారంభం

భారత్ సమ్మిట్ సమావేశానికి హాజరు

హైదరాబాద్, నవంబర్ 13(ప్రజాజ్యోతి): లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం నవంబర్ 14న హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ 'భారత్ సమ్మిట్-2026'తో పాటు గిగ్ వర్కర్ల సంక్షేమ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ముందుగా ఉదయం 10:30 గంటలకు హైటెక్ సిటీలోని జయభేరి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకాన్ని రాహుల్ గాంధీ లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2:30 గంటలకు మాదాపూర్‌లోని నోవోటెల్ (హెచ్ఐసీసీ) వేదికగా జరిగే భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో ఆయన కీలక ఉపన్యాసం చేయనున్నారు.

మిగతా 2లో..

నా ఫోన్ ట్యాప్ అవుతోంది

అందులోనే సాక్ష్యాలు, సీక్రెట్స్ ఉన్నాయి
త్వరలోనే అన్నీ వివరాలు బయటపెడతా
రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు
భారత్‌లో ఫోన్ ట్యాపింగ్ అనేది కఠోర వాస్తవం
రాహుల్ గాంధీ ఆరోపణలపై ప్రశాంత్ కిశోర్

న్యూఢిల్లీ, నవంబర్ 13(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారత ప్రధాని నరేంద్ర మోదీపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక యూజర్ ప్రశ్నకు సమాధానమిస్తూ రాహుల్ గాంధీ తన ఫోన్ వైపు చూపించి, అన్ని సాక్ష్యాలు ఇందులోనే ఉన్నాయన్నారు. తన గురించి సమాచారం ప్రధాని మోదీకి ఎలా చేరుతుందో తనకు తెలుసని, ఎందుకంటే తన ఫోన్ ట్యాప్ అవుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ తనతో

మిగతా 2లో..

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

- ప్రతి కుటుంబానికి 5లక్షల వరకు లబ్ధి
- నవంబర్ 19 నుంచి పథకం ప్రారంభం..!
- పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి
- ఒకేరోజు రెండు కొత్త పథకాలు ప్రారంభం
- పథకాన్ని ప్రారంభించనున్నసీఎం రేవంత్
- 19న సిద్దిపేట బహిరంగ సభలో ప్రారంభం
- మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ
- అదేరోజు నెక్లెస్ రోడ్డులో చీరల పంపిణీ

ఆర్టీసీ ప్రయాణికులకు బంపర్ ఆఫర్

బస్ పాస్ వినియోగదారులకు రాయితీలు

హైదరాబాద్, నవంబర్ 13(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) రోజువారీ బస్సు ప్రయాణాన్ని మరింత పొదుపుగా...సులభంగా, సౌకర్యవంతంగా మార్చేందుకు ప్రయాణికులకు భారీ శుభవార్త అందించింది. సంస్థ తమ నెలవారీ సీజన్ టికెట్ పథకం కింద 09 అదనపు సౌకర్యాలు, ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. ఈ సవరించిన నిబంధనలు నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి రానున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, రోజూ ప్రయాణించే వారికి నిర్ణయం

మిగతా 12లో..

అసోంలో ఘోర రోడ్డు ప్రమాదం

ట్రక్కును ఢీకొట్టిన మినీ బస్సు. ప్రమాదంలో 26 మంది మరణం

కొనసాగుతున్న సహాయక చర్యలు



కోహోరా రేంజ్, నవంబర్ 13(ప్రజాజ్యోతి): అసోం సిఎం తీవ్ర దిగ్భ్రాంతిఅసోంలోని కజిరంగా నేషనల్ పార్క్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. కోహోరా రేంజ్‌లోని హతికులి టీ ఎస్టేట్ దగ్గర ఉన్న రంగాజన్ వద్ద 715వ జాతీయ రహదారిపై ప్రయాణికులతో వెళ్తున్న మినీ బస్సు, కంటైనర్ ట్రక్కు ఎదురెదురుగా ఢీకొన్నాయి. బోకాఖాత్ నుంచి నాగావ్ వెళ్తున్న మినీ బస్సు పార్క్ సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు మినీ బస్సు నుజ్జునుజ్జయ్యింది. దీంతో చాలా మంది ప్రయాణికులు

మిగతా 12లో..

220 కోట్లతో ఆటోనగర్ కాలనీలు

ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు..
హైదరాబాద్‌లో 4 చోట్ల టవర్లు నిర్మాణం
తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



హైదరాబాద్, నవంబర్ 13(ప్రజాజ్యోతి): హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలోని ఆటో కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. వారికి సొంతింటి కల సాకారం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. వారి కోసం ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్ల టవర్లను నిర్మించాలని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 12లో..



హైదరాబాద్, నవంబర్ 13(ప్రజాజ్యోతి): తెలంగాణలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తీసుకురానున్నారు. ఈ పథకం అమలుపై హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు, ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి భట్టి విక్రమార్క అన్ని జిల్లాల

మిగతా 2లో..

సంపాదకీయం

కుప్పకూలిన ఎన్విడియా షేర్లు!?

చైనా గూఢచారితో వివాహేతర సంబంధం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎన్విడియా సీఈఓ చివరకు పదవి నుంచి తప్పుకున్నారు. అన్ని పదవులకు ఆయన రాజీనామా చేశారు. ఈ రాజీనామాను అమోదించిన బోర్డు.. తాత్కాలిక సీఈఓను నియమించింది. ఆయన వారసుడి ఎంపిక కోసం అన్వేషణ కొనసాగుతుందని తెలిపింది. చైనా గూఢచారిగా అనుమానిస్తున్న అలీసాతో పాటు కంపెనీలోని ఓ కింది స్థాయి ఉద్యోగినితో హువాంగ్ లైంగిక సంబంధం పెట్టుకున్నట్టు మరో నివేదిక వెలుగులోకి రావడం గమనార్హం. కంపెనీ శాశ్వత వారసుడి కోసం అన్వేషిస్తుందని, హువాంగ్ బోర్డులో కొనసాగరని ఒక ప్రకటనలో తెలిపింది. చైనా గూఢచారిగా అనుమానిస్తున్న అలీసా హువాంగ్‌తో పాటు తన సంస్థలో పనిచేసే ఒక ఉద్యోగితో ఆయనకు వివాహేతర సంబంధం ఉందని నివేదికలు వచ్చాయి. దీంతో ఎన్విడియా సహ వ్యవస్థాపకుడు, నాల్గో అతిపెద్ద పెట్టుబడిదారు అయిన 63 ఏళ్ల హువాంగ్‌పై ఒత్తిడి పెరుగుతోంది. చివరకు ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. మరోవైపు.. మార్కెట్ ట్రేడింగ్ సమయంలో ఎన్విడియా షేర్లు సుమారు 8 శాతం పడిపోయాయి. వాల్‌స్ట్రీట్‌లో అంతకుముందు రోజు ట్రేడింగ్‌లో కంపెనీ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎన్విడియా డైరెక్టర్ల బోర్డుకు సన్నిహితులైన కొందరితో బీబీసీ నార్త్ అమెరికా టెక్నాలజీ కరస్పాండెంట్ లిల్లీ జమాలి మాట్లాడారు. ఎన్విడియాలోని ఒక మహిళా ఉద్యోగినితో 2007 నుంచి వివాహేతర సంబంధం ఉందని తనపై మరో ఆరోపణ వెలుగులోకి వచ్చిన తర్వాత, భవిష్యత్తు ఆశాజనకంగా అనిపించలేదని ఎన్విడియా సీఈఓగా ఉన్న సమయంలో జెన్సన్ హ్వాంగ్ అన్నారు. ఈ ఎఫైర్ గురించి 'న్యూయార్క్ టైమ్స్' రిపోర్టు చేసింది. దీనికి ముందు చైనా కోసం గూఢచర్యం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక మహిళతో ఆయనకు సంబంధం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. జెన్సన్ హ్వాంగ్ వివాహేతర సంబంధంపై విచారణ జరిపేందుకు నవంబర్ 10న (మంగళవారం) అమెరికాకు చెందిన ఒక ప్రముఖ న్యాయ సంస్థను కంపెనీ నియమించింది. అంతకుముందు, కంపెనీ డైరెక్టర్ల బోర్డు హ్వాంగ్‌కు మద్దతు తెలిపింది. కంపెనీ రహస్యాలు లేదా జాతీయ భద్రతకు భంగం వాటిల్లిందని భావించడానికి తమ బోర్డుకు ఎటువంటి కారణాలూ కనిపించలేదని పేర్కొంది.. అయితే, నవంబర్ 12న (గురువారం) కంపెనీ బోర్డు చేసిన ప్రకటనలో.. జెన్సన్ హ్వాంగ్ తన పదవి నుంచి వైదొలిగినట్లు తెలిపింది. 'ఎన్విడియాకు జెన్సన్ సేవలు ఎనలేనివి' అని పేర్కొంది. ఎన్విడియా చిప్‌లను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సిస్టమ్స్, డేటా సెంటర్స్, వీడియో గేమ్స్, డ్రైవర్‌లెస్ వెహికిల్స్ వంటి టెక్నాలజీలలో ఉపయోగిస్తున్నారు. ఏఐ రంగంలో చైనాపై ఆధిక్యాన్ని సాధించేందుకు అమెరికా ప్రయత్నాలలో ఈ చిప్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. జాతియ భద్రతకు ఆందోళనలను పేర్కొంటూ .. 2022 నుంచి అత్యంత అధునాతన ఎన్విడియా చిప్‌లను చైనాకు ఎగుమతి చేయకుండా అమెరికా ఆంక్షలు విధించింది. అయితే, అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఆధ్వర్యంలో ఈ ఆంక్షల నుంచి కొంత మేర ఉపశమనం లభించింది. ఎన్విడియా ప్రవర్తనా నియమావళి ప్రకారం.. ఉద్యోగులు వ్యక్తిగత సంబంధాలతో సహా, తమ చర్యల వల్ల కాన్‌ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రస్ట్‌కు (కంపెనీ ప్రయోజనాలను దెబ్బతీసే) దారితీసే పరిస్థితులకు దూరంగా ఉండాలి. దుష్ప్రవర్తన ఫిర్యాదులపై వెంటనే విచారణ జరుపుతామని కూడా ఆ సంస్థ తెలిపింది. ఎన్విడియా ప్రవర్తనా నియమావళికి సంబంధించి ఉద్యోగులకు గతంలో పంపిన ఒక సందేశంలో.. కంపెనీ ప్రధాన విలువలను నిలబెట్టుకోవాలని, ఉన్నత నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాలని హ్వాంగ్ వారిని కోరారు. ఈలోగా, హ్వాంగ్‌కు సంబంధించి మరో వివాహేతర సంబంధం వెలుగులోకి రావడంతో, ఇప్పుడు ఆయనపైనే పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చైనాకు చెందిన గూఢచారిగా అనుమానిస్తున్న మహిళతో హ్వాంగ్‌కు సంబంధం ఉందన్న విషయం వెలుగులుకి రావడంతో, చైనా, అమెరికాతో సహా ప్రపంచవ్యాప్తంగా కలకలం రేగింది. ఈ విషయంపై దర్యాప్తు కూడా ప్రారంభమైంది. నవంబర్ 8న (ఆదివారం నాడు) కంపెనీ ఉద్యోగులకు పంపిన ఒక ప్రకటనలో.. తనకు వివాహేతర సంబంధం ఉందని ఒప్పుకుని, ఉద్యోగులకు క్షమాపణలు చెప్పారు. ఇదిలా ఉండగా, నవంబర్ 11న (బుధవారం) మరో వార్తా కథనం వెలుగులోకి వచ్చింది. ఆ కథనం ప్రకారం.. ఎన్విడియా హెల్త్‌కేర్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్ అయిన కింబర్లీ పావెల్‌తో కూడా హ్వాంగ్‌కు వివాహేతర సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి.ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్‌లను అభివృద్ధి చేసే డెవలపర్‌ల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. మైక్రోసాఫ్ట్, గూగుల్ యాజమాన్య సంస్థ ఆల్ఫాబెట్, మెటా, యాపిల్ వంటి టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఏఐ ప్రొడక్ట్‌లను డెవలప్ చేయడానికి చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ పోటీ వల్ల ఎన్విడియా లాభపడుతోంది. ఎందుకంటే ఈ కంపెనీ ఏఐ చిప్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాఫ్ట్‌వేర్ కోసం కంప్యూటర్ చిప్‌లను తయారు చేసే కంపెనీ ఎన్విడియా. అయితే, ఈ మార్కెట్‌లో ఎన్విడియా ఆధిపత్యం ఎంత కాలం కొనసాగిస్తుందనే దానిపైనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రంగంలో కంపెనీ పోటీదారులు పెరుగుతున్నారు. అందుకే, ప్రస్తుత మార్కెట్ ఆధిపత్యాన్ని కొనసాగించడం ఎన్విడియాకు కష్టమవుతుందని 2024 ఫిబ్రవరిలో బార్క్లేస్ క్రెడిట్ అనలిస్ట్ సందీప్ గుప్తా చెప్పారు. 1993లో కాలిఫోర్నియాలో స్థాపించిన ఎన్విడియా కంపెనీ సహ-వ్యవస్థాపకులలో జెన్సన్ హ్వాంగ్ ఒకరు. ఆ సమయంలో గేమింగ్, ఇతర అప్లికేషన్ల కోసం గ్రాఫిక్స్ చిప్‌లపై ఎన్విడియా దృష్టి సారించింది. 1999లో ఈ కంపెనీ జీపీయూ - గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను డెవలప్ చేసింది. ఇది కంప్యూటర్ ఇమేజ్ డిస్‌ప్లేను మెరుగుపరచడంలో సాయపడింది. ఈ జీపీయూ అనేక చిన్న పనులను ఏకకాలంలో చేయడానికి సాయపడింది. దీన్నే ప్యారలల్ ప్రాసెసింగ్ అంటారు. అయితే, ఈ జీపీయూ మరో ఉపయోగాన్ని 2006లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలోని పరిశోధకులు కనుగొన్నారు. సంప్రదాయ ప్రాసెసింగ్ చిప్‌లను ఉపయోగించి సాధ్యం కాని మ్యాథమేటికల్ ఆపరేషన్స్‌ను ఈ జీపీయూను ఉపయోగించి వేగవంతం చేయొచ్చని వాళ్లు గుర్తించారు. ఇక నుంచి ఏఐ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎన్విడియా, జెన్సన్ హ్వాంగ్ నిర్ణయించుకున్నారు. జీపీయూలను ప్రోగ్రామ్ చేయడానికి అవసరమైన సాధనాలను రూపొందించేందుకు కావాల్సిన పరిశోధనలో ఎన్విడియా భారీగా పెట్టుబడి పెట్టింది. ఇక్కడే గ్రాఫిక్స్‌కు అతీతంగా ఆలోచించడం, కొత్త రంగాలలో మనం ఏమి చేయగలమోనని పరిశీలించడం ప్రారంభించింది ఎన్విడియా. ఈ కొత్త సాధనాన్ని ఎన్విడియా కంప్యూటర్ చిప్‌లకు జోడించారు. ఆ సమయంలో, కంప్యూటర్ గేమర్‌లకు దీని అవసరం పెద్దగా లేదు. దీని గురించి వారికి అంతగా తెలియదు. కానీ, సగటు వ్యక్తి కోసం రూపొందించిన కంప్యూటర్, హార్డ్‌వేర్‌పైనే 'అధిక పనితీరు గల కంప్యూటర్'ను అభివృద్ధి చేయడం పరిశోధకులకు ఒక పెద్ద విషయంగా ఉండేది. ఇది ఆధునిక కృత్రిమ మేధస్సులో నెక్స్ట్ జనరేషన్ కి దారితీసింది. ఇంతలో, 2012లో అలెక్స్‌నెట్ వచ్చింది. అది ఇమేజ్‌లను గుర్తించి, సృష్టించగల ఒక ఏఐ. ఎన్విడియాకు చెందిన రెండు ప్రోగ్రామబుల్ జీపీయూలను ఉపయోగించి అలెక్స్‌నెట్‌కు శిక్షణ ఇచ్చారు. సంప్రదాయ ప్రాసెసింగ్ చిప్‌లపై నెలలు పట్టే పని కేవలం కొన్ని రోజుల్లోనే పూర్తయింది. దీని తర్వాత, ఏఐకి మరింత అనువైన జీపీయూలను రూపొందించడంపై దృష్టి సారించి, వాటిలో భారీగా పెట్టుబడి పెట్టింది ఎన్విడియా. దీంతో పాటు, ఈ సాంకేతికతను ఉపయోగించడాన్ని సులభతరం చేసే సాఫ్ట్‌వేర్‌ను కూడా ఆ కంపెనీ రూపొందించింది. ఒక దశాబ్దం తర్వాత... బిలియన్ల డాలర్ల పెట్టుబడితో చాట్‌జీపీటీ ఆవిర్భవించి, ఏఐ రంగాన్ని మార్చేసింది. కాగా జెన్సన్ హ్వాంగ్‌కు సంబంధించిన వివాదం వెలుగులోకి వచ్చిన తర్వాత ఎన్విడియా షేర్లు భారీగా పతనమయ్యాయి. మరోవైపు, చిప్ తయారీ రంగంలో ఎన్విడియాకు ప్రధాన పోటీదారైన ఏఎండీ షేర్లు మాత్రం పెరిగాయి. కాలిఫోర్నియాకు చెందిన ఏఎండీ షేర్లు గత ఐదు రోజుల్లో 21 శాతానికి పైగా పెరిగాయి. ఎన్విడియా చుట్టూ నెలకొన్న అనిశ్చితిని నివారించుకునేందుకు, పెట్టుబడిదారులు ఇప్పుడు ఇతర టెక్నాలజీ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెట్టడం వైపు మళ్లుతున్నారు. భారీ డేటా సెంటర్లలో వాడే గ్రాఫిక్స్ ప్రాసెసర్లు, ఏఐ చిప్‌ల మార్కెట్‌లో ఎన్విడియాతో ఏఎండీ పోటీ పడుతోంది. ఏఐ టెక్నాలజీ అభివృద్ధిలో ఈ డేటా సెంటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఎన్విడియాతో పోలిస్తే ఏఎండీ చాలా చిన్న కంపెనీ. జూలై 2025 తర్వాత మొదటిసారిగా ఎన్విడియా మార్కెట్ విలువను 4 ట్రిలియన్ల కంటే దిగువకు పడిపోవడం ఇదే మొదటిసారి. ఏది ఏమైనా ఎన్విడియాలో నెలకొన్న సందిగ్ధతకు చమరగీతం పాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

పెట్టుబడులు ఆహ్వానించడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ప్రముఖులు నగరాన్ని ప్రత్యక్షంగా చూసి, ప్రభుత్వ పారిశ్రామిక విధానాలను తెలుసుకుంటారనే ఉద్దేశంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడికి వచ్చే ప్రతి అతిథి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, భారత్ సమ్మిట్‌కు ఆహ్వానించిన కొంతమంది విదేశీ ప్రతినిధులకు మొదట అనుమతులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఆ తర్వాత నిరాకరించడంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసే ఏ నిర్ణయం తీసుకున్నా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్డు, తుమ్మిడిహట్టి ప్రాజెక్టు ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం ఏది చేసినా కిషన్ రెడ్డి, రాంచందర్ రావు, కేటీఆర్ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. వారు వ్యతిరేకిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాదని, తెలంగాణ ప్రజల అభివృద్ధిని అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వస్తే స్వాగతించిన బీజేపీ నేతలు, ఇప్పుడు భారత్ సమ్మిట్‌కు రాహుల్ గాంధీ వస్తుంటే విమర్శించడం తగదన్నారు. కర్టెన్ రైజర్ కార్యక్రమానికి, ఎల్ నినోపై అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానించినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ హాజరు కాలేదని, అందుకే వారిని తెలంగాణ లెక్కల్లో లేరని భావిస్తున్నామని ఆయన విమర్శించారు. గిగ్ వర్కర్లను ఆదుకునే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని, తెలంగాణలో మాత్రం రేపటి నుంచే గిగ్ వర్కర్స్ చట్టాన్ని అమలు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. భారత్ సమ్మిట్ ముగింపు సందేశం ఇచ్చేందుకు హైదరాబాద్ వస్తున్న రాహుల్ గాంధీ చేతుల మీదుగా ఈ చట్టం అమలును ప్రారంభిస్తామని తెలిపారు. ప్రధాని మోదీ విదేశాలకు వెళ్లి ఉపన్యాసాలు ఇస్తే కరెక్టు, రాహుల్ గాంధీ సదస్సులో పాల్గొంటే తప్పు అన్నట్లుగా బీజేపీ నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు. రాహుల్ గాంధీ బీజేపీని ఓడించి దేశానికి ప్రధాని అవుతారనే భయం వారిలో ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో అందరి అభిప్రాయాలు తీసుకుంటామని, సుపరిపాలన కోసం రాజ్యాంగాన్ని 106 సార్లు సవరించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ శాంతి కోసం చర్చ జరగాల్సిన అవసరం ఉందని, బీజేపీని వ్యతిరేకిస్తే భారతదేశాన్ని వ్యతిరేకించినట్లు కాదని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి ప్రజల మనసుల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ భారతదేశ ఆత్మ అని, ఒకరు విమర్శించినంత మాత్రాన రాహుల్ గాంధీ ప్రతిష్ట తగ్గదని, ఇప్పటికైనా బీజేపీ నేతలు తమ కడుపులోని విషాన్ని తెలంగాణ ప్రజలపై ప్రదర్శించకుండా విజ్ఞత ప్రదర్శించాలని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రయోజనాల కంటే గుజరాత్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ సమస్యలను కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము తీసుకుంటున్న నిర్ణయాలను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఉద్దేశపూర్వకంగా వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర సమస్యలపై స్పందించాల్సిన విధంగా వ్యవహరించడం లేదని రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయని.. ఎల్‌నినో ప్రభావం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు హెచ్చరికలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. నీటి సమస్యపై బీఆర్ఎస్ అసెంబ్లీలో చర్చకు రావాలని సూచించారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌పై కూడా సీఎం రేవంత్ స్పందించారు. గ్లోబల్ సమ్మిట్‌కు ముందు భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని.. ఇందులో పాల్గొనేందుకు సుమారు 70 దేశాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులను ఆహ్వానించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రత్యేకతలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, రాష్ట్ర అభివృద్ధి అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని వివరించారు. అయితే భారత్ సమ్మిట్‌కు హాజరుకావాల్సిన విదేశీ ప్రతినిధులను కేంద్రంలోని మోదీ సర్కార్ అడ్డుకుంటోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ సదస్సుతో ఎలాంటి ప్రయోజనం లేదంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన, రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. శనివారం రోజున భారత్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో రాహుల్ గాంధీ ప్రసంగించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను సీఎం రేవంత్ తప్పుబట్టారు. రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు వస్తే బీజేపీకి వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారనే భయంతోనే బీజేపీ నేతలు ఆయనను వ్యతిరేకిస్తున్నారని వ్యాఖ్యానించారు.ప్రధాని మోదీ వివిధ దేశాలకు వెళ్లి అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొనవచ్చని.. ఇతర దేశాల నాయకులను కలవవచ్చని.. అలాంటప్పుడు రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యబద్ధమైన కార్యక్రమంలో పాల్గొనడాన్ని ఎందుకు తప్పుబడుతున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. గతంలో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేదని గుర్తుచేశారు. ఇప్పుడు బీజేపీ నేతలు రాహుల్ గాంధీని అవమానించేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక.. హైదరాబాద్‌లో గిగ్ వర్కర్లను ఉద్దేశించి రాహుల్ గాంధీ ప్రసంగించనున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. భారత్ సమ్మిట్ వేదికగా భారత్ తరఫున ప్రపంచానికి సందేశం ఇచ్చేందుకు రాహుల్ హైదరాబాద్‌కు వస్తున్నారని పేర్కొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

మొదటిపేజీ తరువాయి..

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హనుమకొండ ఐడీఓసీ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇప్పటివరకు జీవిత బీమా పథకాలు కొన్ని నిర్దిష్ట వర్గాలకే పరిమితమయ్యాయని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి కుటుంబానికి భద్రత కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పథకాన్ని రూపొందించిందని తెలిపారు. నవంబర్ 14 నుంచి ఈ పథకంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. నవంబర్ 19న ప్రతి గ్రామంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. కుటుంబ పెద్ద సూచించిన వ్యక్తిని నామినీగా నమోదు చేసుకోవచ్చని, ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ప్రతిపాదించే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రతి గ్రామం, పట్టణంలోని ప్రతి వార్డులో నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. నవంబర్ 18న గ్రామాల్లో టాంటాం ద్వారా ప్రచారం నిర్వహించి పథకం ప్రయోజనాలు, దరఖాస్తుల స్వీకరణ వివరాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అర్హత ఉన్న ఏ కుటుంబం కూడా సమాచారం లేక ఈ పథకం నుంచి దూరం కాకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను కచ్చితత్వంతో సేకరించి, దరఖాస్తుల నమోదు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సూచించారు. కుటుంబంలోని సంపాదించే సభ్యుడికి బీమా కల్పించే విధంగా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల అర్హుల వివరాలను సేకరించాలని తెలిపారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పారు. బీమా పొందే వ్యక్తి పేరు, తండ్రి లేదా భర్త పేరు, లింగం, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్‌తో పాటు కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ నంబర్లు నమోదు చేయాలన్నారు. జిల్లా, మండలం, గ్రామం లేదా పట్టణ వార్డు వివరాలను కూడా దరఖాస్తులో పొందుపరచాలని సూచించారు. నామినీ వివరాల నమోదులోనూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ప్రతిపాదిస్తే.. ప్రతి ఒక్కరి వాటాను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. నామినీ మైనర్ అయితే అతని తరఫున ఉండే గార్డియన్ వివరాలను కూడా సేకరించాలన్నారు. ప్రతి దరఖాస్తులో అవసరమైన వివరాలన్నీ పూర్తిగా ఉండటంతో పాటు దరఖాస్తుదారుడి సంతకం, ధ్రువీకరణ అధికారి సంతకం తప్పనిసరిగా ఉండేలా చూడాలని చెప్పారు. సంతకం చేసిన దరఖాస్తులను స్కాన్ చేసి డిజిటల్ విధానంలో బీమా సంస్థకు పంపించాలని, అసలు దరఖాస్తులను జిల్లా స్థాయిలో భద్రపరచాలని సూచించారు. వచ్చే 15 నుంచి 20 రోజుల పాటు యుద్ధప్రాతిపదికన ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు, నామినీ వివరాలు సేకరించాలని సీఎస్ స్పష్టం చేశారు. ఏ ఒక్క కుటుంబం కూడా నమోదు ప్రక్రియలో మిగిలిపోకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీకి రూ.5 లక్షల పరిహారం అందించే ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, సంబంధిత గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో క్లెయిమ్‌ల పరిశీలన చేపట్టాలని తెలిపారు.

భారత్‌కు ఇంకా పూర్తి ఆహార భద్రత రాలేదు

మొదటిపేజీ తరువాయి..

కారణమని ఆయన అన్నారు. దిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, భారత్ తన వంటనూనెల అవసరాల్లో సగానికి పైగా దిగుమతుల ద్వారానే తీర్చుకుంటోందని చెప్పారు. ఈ దిగుమతులు సుమారు 17 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉన్నాయని, వీటి విలువ దాదాపు 20 బిలియన్ అమెరికన్ డాలర్లు ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు. శుక్రవారం దిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. భారతీయులు తినే శనగలు ఆస్ట్రేలియా నుంచి, మసూర్ పప్పు వంటివి ఆస్ట్రేలియా, కెనడా నుంచి వస్తున్నాయని తెలుసుకుని తాను ఆశ్చర్యపోయానని అశోక్ అన్నారు. అంతేకాకుండా, మరికొన్ని రకాల పప్పుధాన్యాలు మయన్మార్, ఆఫ్రికా, రష్యా నుంచి దిగుమతి అవుతున్నాయని పేర్కొన్నారు. "ఇండోనేసియా, మలేసియా, అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుంచి వంటనూనెలు లేదా నూనెగింజలను, అలాగే, ఆస్ట్రేలియా, కెనడా, ఆఫ్రికా, మయన్మార్, రష్యా నుంచి పప్పుధాన్యాలను భారత్ దిగుమతి చేసుకోవడంలో తప్పేముంది అని మీరు అడగవచ్చు. కానీ, దీనివల్ల అంతర్జాతీయ సరఫరాలో ఆటంకాలు ఏర్పడినా లేదా ధరల్లో ఆకస్మిక మార్పులు వచ్చినా మనం తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉంది" అని ఆయన హెచ్చరించారు.

నేడు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ..

మొదటిపేజీ తరువాయి..

దాదాపు 70 దేశాల నుంచి వచ్చిన వెయ్యి మంది ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించనున్న రాహుల్, విదేశాంగ విధానంలో ప్రజాస్వామ్య విలువలు, మారుతున్న ప్రపంచ క్రమంపై దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని సుమారు ఆరు లక్షల మంది గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నూతన సంక్షేమ చట్టం నిబంధనలను రాహుల్ గాంధీ ఆవిష్కరిస్తారు. శిల్పకళా వేదిక నుంచి నిర్వహించే గిగ్ వర్కర్ల ర్యాలీలోనూ ఆయన పాల్గొని, భారత్ జోడో యాత్రలో ఇచ్చిన హామీ మేరకు కార్మికులతో ముఖాముఖి మాట్లాడనున్నారు. రాహుల్ గాంధీ పర్యటన, అలాగే నవంబర్ 15న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హైటెక్స్ పర్యటన నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నవంబర్ 13 రాత్రి 7 గంటల నుంచి నవంబర్ 15 సాయంత్రం 6 గంటల వరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్లు, పారాగ్లైడర్లు, మైక్రోలైట్ విమానాల ఎగురవేతను నిషేధిస్తూ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు.

నా ఫోన్ ట్యాప్ అవుతోంది

మొదటిపేజీ తరువాయి..

ఫేస్ టు ఫేస్ చర్చకు సిద్ధమయ్యే రోజున, ఎవరు విదేశీ శక్తుల నియంత్రణలో ఉన్నారో ప్రపంచానికి తెలిసిపోతుందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ ఎప్పటి నుంచి దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారో, దానికి సంబంధించిన ఇతర వివరాలు కూడా త్వరలోనే బయటకు వస్తాయన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తమకు విదేశీ సహాయం అందుతోందని అంటున్నారు, అయితే రాహుల్ గాంధీ మాత్రం ప్రధాని మోదీని విదేశీ శక్తులు నియంత్రిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణకు సాక్ష్యం ఏం ఉందని ఓ నెటిజన్ ప్రశ్నించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక యూజర్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని అడిగిన ప్రశ్న అనంతరం చర్చకు దారితీస్తుంది. ఈ ప్రశ్నకు సమాధానంగా రాహుల్ గాంధీ తన ఫోన్ వైపు చూపిస్తూ, అన్ని సాక్ష్యాలు మొబైల్ లోనే ఉన్నాయని పేర్కొన్నారు. తన ఫోన్ ట్యాప్ అవుతోందని, అందుకే ప్రధాని మోదీకి తన గురించి సమాచారం అందుతోందని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ తనతో చర్చకు సిద్ధమయ్యే రోజున, ఎవరు విదేశీ శక్తుల నియంత్రణలో ఉన్నారో దేశ ప్రజలందరికీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ముఖాముఖి చర్చకు సిద్ధమా అని ప్రధాని మోదీకి సవాల్ విసిరారు. ఏ వేదికపైనైనా ప్రధాని మోదీతో వన్ ఆన్ వన్ డిబేట్‌కు తాను సిద్ధమని, ఆ తరువాత మోదీ ప్రధానిగా కొనసాగరని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు కోరుకుంటే తమకు నచ్చిన వారిని ఈ చర్చకు జడ్జిగా పెట్టుకోవచ్చని రాహుల్ అన్నారు. అదానీ, ==ూా అధినేత మోహన్ భాగవత్‌ను కూడా జడ్జిగా కూర్చోబెట్టవచ్చని ఆయన అన్నారు. ప్రధానితో చర్చకు తాను సిద్ధమని, ఆ చర్చ తర్వాత నరేంద్ర మోదీ ప్రధానిగా ఉండలేరని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇంతకుముందు కూడా పలు సందర్భాల్లో ప్రధాని నరేంద్ర మోదీకి బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. 2019 ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా రఫేల్ ఒప్పందం, అవినీతి అంశంపై ప్రధాని మోదీని 15 నిమిషాల ప్రత్యక్ష చర్చకు సవాల్ చేశారు. ఆ తర్వాత 2024 మే నెలలో లోక్‌సభ ఎన్నికల సమయంలో మాజీ న్యాయమూర్తి మదన్ బి. లోకూర్, అజిత్ పి. షా, సీనియర్ జర్నలిస్ట్ ఎన్. రామ్ ఇద్దరు నేతలను బహిరంగ చర్చకు ఆహ్వానించారు. రాహుల్ గాంధీ ఈ ఆహ్వానాన్ని స్వీకరిస్తూ, ఎన్నికల అంశాలపై ప్రధాని మోదీతో ముఖాముఖి చర్చకు ఆహ్వానించారు.'
మరోవైపు దేశంలో ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందన్నది కాదనలేని వాస్తవమని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్నేళ్ల కిందట దేశంలో తీవ్ర దుమారం రేపిన 'పెగాసస్' నిఘా వివాదం వెలుగులోకి వచ్చిన సమయంలో, తన ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైందని ఆయన వెల్లడించారు. ఆ సమయంలో తాను పోల్ స్ట్రాటజిస్ట్‌గా ఉన్నట్లు గుర్తుచేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తన ఫోన్‌ను ట్యాప్ చేయిస్తున్నారంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ప్రశాంత్ కిశోర్ శుక్రవారం రోజు ఇలా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీతో ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమంటూ గతంలో విసిరిన సవాలుకు మరింత ఆజ్యం పోస్తూ రాహుల్ గాంధీ మరోసారి ఆ విషయాన్ని ప్రస్తావించారు.

రైల్వే రిజర్వేషన్ లో పాత విధానం రద్దు

మొదటిపేజీ తరువాయి..

ఖరారు అవుతుందో లేదో తెలియక ప్రయాణీకులు టెన్షన్ పడే పరిస్థితి నెలకొంది. కొందరికి ఆర్‌ఏసీలోకి.. మరి కొన్ని రద్దు చేస్తూ రైలు మరి కొద్ది గంటల్లో బయల్దేరే వేళ ప్రకటిస్తున్నారు. దీంతో, ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమయంలోనే కీలక మార్పులు అమలు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. రైలు ప్రయాణీకులకు ఇప్పటి వరకు టికెట్ ఖరారు కాని వారికి చాలా మందికి ఆర్‌ఏసీ, వెయిటింగ్ లిస్టులో టికెట్లు జారీ అవుతున్నాయి. అయితే.. చాలా మంది ఆర్‌ఏసీ టికెట్ దొరికినా చాలనుకొని సీటు షేరింగ్ తో సర్దుకు పోతున్నారు. కాగా, ప్రయాణీకుల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు రైల్వే శాఖ సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ఆర్‌ఏసీ విధానానికి త్వరలో తెరపడే అవకాశా లు కనిపిస్తున్నాయి.. దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఈ పద్ధతిని పూర్తిగా తొలగించే ఆలోచనలో రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. గతంలో రైల్వే టికెట్ల రిజర్వేషన్లు ఎక్కువగా మాన్యువల్ పద్ధతిలో జరిగేవి.. ఎవరైనా టికెట్ క్యాన్సిల్ చేసుకున్నప్పుడు ఖాళీ అయ్యే బెర్తులను ఎప్పటికప్పుడు గుర్తించడం అంత ఈజీ కాదు. దీంతో ఒకే బెర్త్‌ను ఇద్దరు ప్రయాణికులకు కేటాయించేలా ఆర్‌ఏసీ విధానాన్ని తీసుకొచ్చారు. ఇందులో ఇద్దరూ ప్రయాణించవచ్చు. ఒకవేళ మరో ప్రయాణికుడు టికెట్ క్యాన్సిల్ చేసుకుంటే, మిగిలిన వారికి పూర్తి బెర్త్ దక్కే అవకాశం ఉంటుంది. అయితే, ఈ ఆర్‌ఏసీ విధానం పైన ప్రయాణీకుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. టికెట్ లో బెర్తు కోసం పూర్తి ఛార్జ్ వసూలు చేస్తున్నా.. సగం సీటు కేటాయించటం పైన చాలా మంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌ఏసీ విధానంలో ప్రయాణీకులు డబ్బులు పూర్తిగా చెల్లించినా, నిద్రించడానికి మాత్రం సగం స్థలమే ఉండటంతో ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. ఒకే సీటును మహిళ, పురుష ప్రయాణికులకు కేటాయించినప్పుడు ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. ఇలాంటి సందర్భాల్లో ప్రత్యామ్నాయ బెర్తులు అడ్జెస్ట్ చేయడం టికెట్ చెకింగ్ చేసే సిబ్బందికి కూడా సవాలుగా మారుతోంది. ఈ అంశాన్ని పార్లమెంటరీ కమిటీ కూడా ప్రస్తావించింది. ఫుల్ బెర్త్ సౌకర్యం కల్పించకుండా పూర్తి ఛార్జీ వసూలు చేయడంపై పునఃపరిశీలన చేయాలని సూచించింది. దీంతో, ఈ విధానం రద్దు దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని పైన రైల్వే శాఖ అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది.

తెలంగాణ ప్రభుత్వం

ఫారం-VII

స్పెషల్ డిప్యూటీ కలెక్టరు వారి కార్యాలయము (భూసేకరణ) జోగులాంబ గద్వాల జిల్లా
రూఢీ ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి)

జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల ప్రొసీడింగ్స్ నెం. G/508/1/25 తేది: 19.10.2026
ప్రత్యేక ఉపకలెక్టరు, (భూసేకరణ) జె.యల్.ఐ.పి లేఖ నెం. A2/07/2025 తేది: 14.10.2026
జిల్లా రాజ పత్రం నెం. 79/2026 తేది: 19.10.2026

ఈ దిగువ నిర్దిష్ట పరచిన జోగులాంబగద్వాల జిల్లా, గద్వాల మండలము మేలచెర్వు గ్రామము విస్తీర్ణము ఎ.2.125 సెం.లు ప్రజా ప్రయోజనం నిమిత్తము అనగా Package No. 99(D) D-18 of 1L Minor Canal నిర్మాణ నిమిత్తము, అవసరమైయున్నదని భావించనైనది.
కావున జోగులాంబగద్వాల జిల్లా, గద్వాల మండలము మేలచెర్వు గ్రామము విస్తీర్ణము ఎ.2.125 సెం.లు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంనకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

క్ర. సం.	సర్వే నెం.	భూమి విధం (పట్టా/ప్రభుత్వ ఇనాం మొ.)	భూమి రకం (మెట్ట/ తరి మొ.)	భూసేకరణ చేయు విస్తీర్ణము ఎ.సెం.లు	పేరు/చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు)	చెట్లు రకం/ సంఖ్య, కట్టడం రకం/విస్తీర్ణము చ.గజాలలో
1	2	3	4		6	7
1	65	పట్టా	మెట్ట	0.60	1. యేసుదాసు తండ్రి లచన్ 2. హరిజన్ యలేశమ్మ భర్త దానియేల్ 3. హరిజన్ తిమ్మన్న తండ్రి దానియేల్ 4. పి.ఆంజనేయులు తండ్రి చిన్న తిమ్మి 5. పి.గాజుల వెంకటమ్మ భర్త చిన తిమ్మి 6. ఎం.దేవదాసు తండ్రి లచన్ 7. హరిజన్ సమేలు తండ్రి లచన్ 8. మ్యాకల దేవమ్మ భర్త దివంగత హనుమంతు 9. యం.శాంతిరాజు తండ్రి నడిపెన్న 10. చిరంజీవి తండ్రి దేవదానం 11. నారాయణ తండ్రి దేవదానం 12. దేవన్న మాదిగ తండ్రి హరిజన నర్సమ్మ 13. దేవన్న మాదిగ తండ్రి హరిజన నర్సమ్మ 14. మేకల పురుషోత్తం తండ్రి నడిపెన్న **అనుభవదారులు** 1. పి.ఆంజనేయులు తండ్రి చిన్న తిమ్మన్న 2. పి.గాజుల వెంకటమ్మ భర్త చిన్న తిమ్మన్న	(35) టేకు చెట్లు
2	72	పట్టా	మెట్ట	1.025	1. పిల్లిగుంట్ల బేసన్న తండ్రి తిమ్మన్న 2. హరిజన్ బొమ్మన్న తండ్రి చిన్న బొజ్జన్న 3. కుర్వ గోరంట్ల బుచ్చన్న తండ్రి కర్రెన్న 4. శేషన్న తండ్రి బుడ్డ లక్ష్మన్న 5. మరియమ్మ భర్త యెర్రన్న 6. సంతోషమ్మ భర్త హరిజన రామన్న 7. సుశీలమ్మ భర్త అబ్రహం **అనుభవదారులు** 1. కుర్వ గోరంట్ల బుచ్చన్న తండ్రి కర్రెన్న	లేవు
3	73	పట్టా	మెట్ట	0.50	1. హరిజన్ యేసన్న తండ్రి ఉల్లెన్న 2. హరిజన్ గుండన్న తండ్రి ఈదన్న 3. దాసు తండ్రి బీసన్న 4. హరిజన్ శ్యాముల్ తండ్రి ఉల్లెన్న 5. హరిజన్ సుజ్ఞానం తండ్రి ఉల్లెన్న 6. బజారమ్మ భర్త యర్రన్న **అనుభవదారులు** 1. సామేలు తండ్రి ఉలిగన్న	లేవు
	మొత్తం విస్తీర్ణము			2.125		

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.
ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావాసం మరియు పునరుపాధి కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టరు, జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల
సం/- అదనపు కలెక్టరు, జోగులాంబగద్వాల జిల్లా
సం/-. కలెక్టర్, జోగులాంబగద్వాల జిల్లా

DIPR RO.NO: 1134/LA/PP/Advt/Pub/2026-27

మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో
ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం'

● ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు

ఖానాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి) ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ









సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా విద్యార్థులే బాధ్యతలు నిర్వహించి తోటి విద్యార్థులకు ఎంతో ఆత్మవిశ్వాసంతో పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల వస్త్రధారణలో హుందాగా తరగతి గదుల్లోకి అడుగుపెట్టిన విద్యార్థులు, నల్లబల్లపై పాఠ్యాంశాలను వివరిస్తూ చదువు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించడానికి ఉపాధ్యాయులు ఎంతలా శ్రమిస్తారో, ఎంత ఓపికతో వ్యవహరిస్తారో ఈ రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన అందరికీ అర్థమైందని వివరించారు.విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందడమే కాకుండా, ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం మరింత పెరిగిందని అన్నారు. జిల్లా విద్యాధికారిగా వ్యవహరించిన బానవత్ ఉమేష్, ఏం.ఇ.ఓ గా దొనకంటి వేదశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా పస్పుల నిక్షిత్, పి.డి. గా గాజుల సాత్విక్, చెన్నవేని లక్ష్మణ్, ఉపాధ్యాయులుగా మంద నాగచైతన్య, కదమంచి అంజన్న, తుర్కా ఆశ్రిత్ రెడ్డి మామిడాల శ్రీహితి, అద్వాల రామ్ మనోహర్, కన్నల్వార్ నవీన్ తో పాటు మరో 18 మంది బోధన చేశారు. ఉపాధ్యాయులుగా మారి విద్యార్థుల బోధన క్రమాన్ని ఉత్సాహపరితంగా అర్థమయ్యేలా తోటి విద్యార్థులకు బోధించడం పట్ల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల విద్యార్థులను అభినందించారు.

విద్యార్థుల పట్ల పేరెంట్స్ శ్రద్ధ వహించాలి: ఎంపీడీవో రాథోడ్ రాధా వెల్లడి

ఖానాపూర్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి) పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు వెళ్తున్న తమ పిల్లల పట్ల అత్యంత శ్రద్ధ పేరెంట్స్ వైహి శీన్చాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి రాథోడ్ రాధా అన్నారు శుక్రవారం కానాపూర్ పట్టణంలోని ఇషాన్ ప్రైవేట్ పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు చిన్నారి విద్యార్థులు బాలల దినోత్సవం పురస్కరించుకొని వివిధ రకాల దేశభక్తుల తో పాటు సాంప్రదాయ సిద్ధ వేషధారణ చక్కగా వేశారని ఎంపీడీవో పాఠశాల యజమాన్యాన్ని అభినందించారుఅమ్మ (మదర్) అన్ని తానే వ్యవహరిస్తున్న







పది చేతుల వేషధారణ తో పాటు శివుడు మదర్ థెరీసా రైతు భగత్ సింగ్ మహారాజు పర్యావరణ ప్రకృతి లాంటి అనేక ఆకర్షణీయమైన వేషధారణ చిన్నారులకు కల్పించి వాటి పట్ల వారికి అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ తమ పిల్లలకు పోషకులుగా తల్లిదండ్రులుగా విద్యార్థులు పాఠశాల నుంచి రాగానే ఏం చదివారు ఏం చేస్తారు గమనించాలని తమ ఇంట్లో సీరియల్ చూస్తూ తామే స్మార్ట్ఫోన్ పట్టుకొని పిల్లల్ని ఫోన్ చూడొద్దని హోంవర్క్ చేసుకోవాలని బెదిరించడం తప్పన్నారు పెద్దలు ఎలాంటి చర్యలు చేస్తే వాటిని పిల్లలు ఆకర్షిస్తారని కాబట్టి వారికి హోంవర్క్ స్మార్ట్ఫోర్ట్ అలవాటు కాకుండా ఉండాలంటే మొదట పెద్దలుగా తామే మానుకొని వారి బాటలో వెళ్లి వారి అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీఓ రాధా తెలిపారు చాచా నెహ్రూ పిల్లలంటే అమి తమైన ప్రేమనూరాగాలు ఉండడం వల్లే చాచా నెహ్రూ జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవం గా పరిగణించారన్నఈ విషయాన్ని విద్యార్థులు గుర్తించాలని ఆటపాటలతో పాటు విద్యలో ముందుండాలని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి పైకి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ ప్రైవేట్ విద్యాసంస్థల యూనియన్ నాయకులు బండపాటి మనోహర్ స్వామి పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఇంటా ఇంకుడు గుంత.. భూగర్భ జలాలకు కొత్త ఊపిరి!

● మధురనగర్‌లో ఇంటింటా పర్యటించిన నాయకులు, అధికారులు.. జల సంరక్షణపై అవగాహన

నేరడిగొండ నవంబర్ 13 (ప్రజాజ్యోతి): భూగర్భ జలాల పెంపు, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నేరడిగొండ 7వ వార్డు మధురనగర్ కాలనీలో ప్రత్యేక జలసంరక్షణ కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, ఉపసర్పంచ్ గోతి గులాబ్ సింగ్, కార్యదర్శి అరుణ్, కారోబారి పోశెట్టి కాలనీలో ఇంటింటా పర్యటించి ఇంకుడు గుంతల మంజూరుకు చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ సింగ్ మాట్లాడుతూ.. వర్షపు నీరు వృథాగా పోకుండా భూమిలోకి ఇంకితేనే బోర్లు, బావుల్లో నీటి నిల్వలు పెరిగి భవిష్యత్ తరాలకు తాగునీటి కష్టాలు తప్పుతాయని పేర్కొన్నారు. మురుగునీరు నిలిచే చోట కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మించి



పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. “నీటిని కాపాడితేనే భవిష్యత్తును కాపాడుకోగలం.. ప్రతి ఇంటా ఇంకుడు గుంత నిర్మించుకుందాం” అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు షాకీర్, సాప్, యూనుస్, జియాఉల్లా, నయీమ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న బెల్లాల్ గ్రామంలో వడ్ల కొనుగోలు
కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండలం చిన్న బెల్లాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూషణ్, ఆర్టీఏ సభ్యులు మల్లేష్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రమేష్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్, డైరెక్టర్ గొల్ల వెంకటేష్, స్థానిక సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు,బొడ్డు గంగన్న సంబంధిత అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆత్రం సుగుణక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గౌరీ గ్రామస్తులు

● గ్రామ సమస్యలను డీసీసీ అధ్యక్షురాలి దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు



ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ జైనూర్ మండలం గౌరీ గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ రషీద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను కలిసి గ్రామ సమస్యలను వివరించారు. అనంతరం గ్రామస్తులు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరగా, సుగుణక్క వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ నూతనంగా పార్టీలో చేరిన వారంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కట్కార్ భీంరావు, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కాలీం, మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ సిదాం తిరుపతి, వాంకిడి ఉప అధ్యక్షులు సెల్వట్ కార్ పేంటు సర్పంచ్ ఆత్రం అయ్యుబాయి, భుజాంగరావు, ఉపసర్పంచులు షేక్ ఫైజల్, షేక్ కాయముద్దీన్, యూత్ ప్రెసిడెంట్ సిదాం జ్యోతిరామ్, గ్రామస్తులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామంతో మధుమేహానికి అడ్డుకట్ట

● శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించడంతో పాటు వ్యాధి బారిన పడకుండా నివారించవచ్చని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆర్కే-8 డిస్పెన్సరీలో నిర్వహించిన మధుమేహ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుమేహ నివారణకు పాటించాల్సిన







ఆహారపు అలవాట్లు, వ్యాయామ నియమాలపై వైద్యులు రూపొందించిన అవగాహన కరపత్రాన్ని జీఎం ఆవిష్కరించారు. శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని మొత్తం 8,200 మంది ఉద్యోగుల్లో సుమారు 24 శాతం మంది, అంటే 1,782 మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. గతంలో 50 ఏళ్ల పైబడిన వారిలోనే బీపీ, షుగర్ సమస్యలు ఎక్కువగా కనిపించేవని, ప్రస్తుతం సరైన శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి మొబైల్ ఫోన్లకు పరిమితం కావడం వంటి కారణాలతో 30 ఏళ్లలోపు వారు సైతం ఈ వ్యాధుల బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. వైద్యులు రూపొందించిన కరపత్రంలోని సూచనలను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు, ఇతర వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

రబీ సీజన్ ప్రణాళిక, విద్య, భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): రాబోయే రబీ సీజన్‌కు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపు, జాతీయ రహదారుల భూసేకరణ పనుల వేగవంతానికి ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, వ్యవసాయ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులకు అవసరమైన సాగునీటి సదుపాయాలు కల్పించేందుకు సూక్ష్మ సేద్యం, ఉద్యానవన శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని, కూరగాయల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాయితీ విత్తనాల పంపిణీ, పంటల మార్పిడి, సూక్ష్మ సేద్య పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థుల హాజరు 73.74 శాతం ఉండగా, మంచిర్యాల జిల్లాలో 72.21 శాతంగా ఉందని, ఉపాధ్యాయుల హాజరు రాష్ట్రస్థాయిలో 87.06 శాతం, జిల్లాలో 88.05 శాతంగా నమోదైందని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరుకు అనుగుణంగా విద్యార్థుల హాజరు పెరిగేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపడేందుకు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగాన్ని విస్తరించాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకులాలు, ఇతర విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని, జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మౌలిక







సదుపాయాలను పరిశీలించాలని తెలిపారు. సమగ్ర శిక్షా పథకం కింద చేపట్టిన సివిల్ పనుల పురోగతిని పర్యవేక్షించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 96 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 11,520 సీట్లకు గాను 7,107 ప్రవేశాలు నమోదై 61.69 శాతం సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయని, మిగిలిన సీట్ల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించాలని, కళాశాలల్లో ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని పర్యవేక్షించాలని సూచించారు. వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు జంతు జనన నియంత్రణ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీల ద్వారా ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలో చేపడుతున్న భూసేకరణ పనుల పురోగతిని సమీక్షిస్తూ అవార్డు జారీ, పరిహారం పంపిణీ, భూముల స్వాధీనం మధ్య ఉన్న వ్యత్యాసాలను తగ్గించాలని ఆదేశించారు. అవార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన భూయజమానులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్ణీత లక్ష్యాల మేరకు భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రబీ సాగుకు సంబంధించి తక్కువ నీటి అవసరం ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు రాయితీ విత్తనాల పంపిణీపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, నాణ్యమైన విద్యాబోధన అందించడం, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

డిసెంబర్ 7న సమ్మెకు సిద్ధం కావాలి

● ఎస్‌పీఎస్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక

మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): రాష్ట్ర సంఘం పిలుపు మేరకు డిసెంబర్ 7న నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలని ఎస్‌పీఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సుంకరి నరేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లక్షెట్టిపేటలో ఆయన అధ్వర్యంలో కార్మికుల సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బెడ్‌షీట్ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు నెలకు రూ.26 వేల స్థిర వేతనం చెల్లించాలని, రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో ఆరు నెలల వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం డిసెంబర్ 7న చేపట్టనున్న సమ్మెలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా విక్రమ్, అధ్యక్షుడిగా పి. గట్టయ్య, ఉపాధ్యక్షురాలిగా ఆర్. జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా ఎం. సతీష్, కోశాధికారిగా బి. లక్ష్మిని ఎన్నుకున్నారు. సలహాదారులుగా ఎం.డి. హసీనా, ఎస్. శిరీష, కె. సునీత, జి. హరీష్, ఎం.డి. జాకీర్‌లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారుడు చిప్పకుర్తి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అగ్గు ప్రశాంత్, మాతా శిశు ఆసుపత్రి కోశాధికారి తోకల రాకేష్, సలహాదారుడు అడెపు రాకేష్, కన్నాల శంకర్, బి. సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 16న ప్రత్యేక పిల్లల ప్రజావాణి

● బాలల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక కార్యక్రమం

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 13,నవంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేదీన జిల్లా కేంద్రంలో సాధారణ ప్రజావాణితో పాటు ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ కార్య క్రమంలో బాల బాలికలకు సంబంధించిన వ్యక్తిగత, సామాజిక సమస్యలు, ఇబ్బందులు, ఇతర ఫిర్యాదులను స్వీకరించ నున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని బాలబాలికలు, వారి తల్లిదండ్రులు, సంరక్షకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులను ప్రత్యేక పిల్లల ప్రజావాణిలో నేరుగా తెలియజేసి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ కోరారు.




ప్రతి కుటుంబానికి జీవిత బీమా భరోసా కల్పించడమే లక్ష్యం

★ దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

★ నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా పథకం ప్రారంభం – నవంబర్ 14 నుంచి అవగాహన కార్యక్రమాలు

★ అన్ని కుటుంబాలకు కుల,మత,ఆదాయ భేదాలు లేకుండా పథకం వర్తింపు

గద్వాల,నవంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ప్రణాళిక,విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలు,అమలు,నమోదు ప్రక్రియ,అవగాహన కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో



కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గద్వాల ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా,జీవిత బీమా రక్షణ కల్పించేందుకు ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు.దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కుల,మత,వర్గ,వర్ణ, లింగ, ఆదాయ భేదాలు లేకుండా రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబాన్ని పథకం పరిధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇప్పటివరకు అమలులో ఉన్న వివిధ బీమా పథకాలు కొన్ని వర్గాలకు,శాఖలకు మాత్రమే పరిమితమయ్యాయని,అందుకు భిన్నంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు వివరించారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడమే పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ఇందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.



ప్రతి కుటుంబం వివరాల నమోదు

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక,ఆర్థిక సర్వేలో సేకరించిన కుటుంబాల వివరాలు,పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్న రేషన్ కార్డుల సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను కూడా సర్వే సమాచారం ఆధారంగా పరిశీలించి పథకం పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ,పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామాలు, వార్డులు,డివిజన్లలో అవసరానికి అనుగుణంగా ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి,ప్రతి కుటుంబం సులభంగా తమ వివరాలను నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.నమోదు కేంద్రాల్లో సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి కుటుంబాల వివరాలను పరిశీలించి బీమా దరఖాస్తులను నమోదు చేయాలని తెలిపారు.నమోదు కేంద్రాల వివరాలు, తేదీలు, సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని సూచించారు.

నామినీల ఎంపికపై అవగాహన కల్పించాలి

బీమా పథకంలో నామినీల ఎంపికకు సంబంధించి కుటుంబాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.బీమా మొత్తానికి ఒకరిని నామినీగా ఎంపిక చేసుకోవడంతో పాటు,ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసి తమకు నచ్చిన విధంగా బీమా మొత్తాన్ని పంపిణీ చేసుకునే అవకాశం ఉందని వివరించారు.దరఖాస్తులు పూర్తి చేసిన అనంతరం వాటిలోని వివరాలను కుటుంబ సభ్యులకు పూర్తిగా చదివి వినిపించి,అర్థమయ్యేలా వివరించిన తర్వాతే సంతకాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.తాము ఏ పథకం కోసం సంతకం చేస్తున్నారో,ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకున్నారో ప్రతి కుటుంబానికి స్పష్టంగా తెలియాలని ఆదేశించారు.

నవంబర్ 14 నుంచి విస్తృత ప్రచారం

నవంబర్ 14 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.గ్రామాలు,పట్టణాలు,మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని ప్రతి వార్డులోనూ పథకం సమాచారం ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు.మీడియా ద్వారా పథకం లక్ష్యాలు, ప్రయోజనాలు,నమోదు విధానం,నామినీల ఎంపిక తదితర అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.నవంబర్ 17,18 తేదీల్లో గ్రామాలు, పట్టణాల్లో పథకం అమలుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు ముందస్తుగా తెలియజేయాలని,అవసరమైన ప్రచార సామగ్రిని అందుబాటులో ఉంచాలని తెలిపారు.

అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

దేశంలోనే తొలిసారిగా ఇటువంటి పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అత్యంత జాగ్రత్తగా,బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పథకం విధివిధానాలు,నమోదు ప్రక్రియ,అమలును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పర్యవేక్షిస్తారని తెలిపారు.ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పథకం ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి చేరేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ,కుటుంబాల జీవిత బీమా నమోదు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు.నమోదు సమయంలో కుటుంబ సభ్యుల వివరాలు,బీమా ప్రయోజనం పొందే వారి వివరాలు,నామినీల సమాచారం ఖచ్చితంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమన్నారు.నవంబర్ 19 నుంచి తదుపరి 15 నుంచి 20 రోజుల వ్యవధిలో నమోదు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు.పథకం విధివిధానాలపై సందేహాలుంటే సంబంధిత శాఖల ద్వారా నివృత్తి చేసుకొని,అమలులో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ పథకానికి 18 నుంచి 59 ఏళ్ల వయసు ఉన్నవారు అర్హులని,ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఓ ముషాహిదా బేగం,సీపీఓ పాపయ్య తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్ కె బాలరాజ్ ఆధ్వర్యంలో విఓ భవన నిర్మాణం భూమి పూజ

కృష్ణా నవంబర్ 13 (ప్రజాజ్యోతి):
కృష్ణా మండల పరిధిలోని ముదుమాల్ గ్రామంలో శుక్రవారం గ్రామ మహిళా సమైక్య భవనం నిర్మాణానికి గ్రామ సర్పంచ్ తో పాటు నాయకులు భూమి పూజ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వికిజీ రామ్ జీ పథకం కింద రూ.10 లక్షల



వ్యయంతో గ్రామంలో వివో భవనాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళ సంఘాల సమావేశాలు,ఆర్థిక లావాదేవీలు, మరియు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించటకు సొంత భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ భవనన్ని నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజు, ఏఈఈ మధు, ఉపసర్పంచ్ తనయుడు జి వెంకటేష్, ఎపిఎం వనిత కుమారి, వార్డు సభ్యులు చెన్నయ్య గౌడ్, మరియు కాద్రు తమ్మప్ప, వాకిటి భీం శంకర్, టి నరసింహా, జీ బస్వరాజ్, యం గోపాల్, రంగప్ప, కె లింగప్ప, చాకలి మరెప్ప,చాకలి గోపాల్ మరియు గ్రామ మహిళ సంఘం లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

యువసేన ప్రధాన కార్యదర్శిగా గాలిముడి అరుణ్ కుమార్

ఉమ్మడి పాలమూరు యువసేన జిల్లా అధ్యక్షుడు మారుతి

నాగర్ కర్నూల్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి బ్యూరో):



శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ ఆదేశాల మేరకు యువసేన పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల మారుతి. అచ్చంపేట లింగోటంకి చెందిన గాలిముడి అరుణ్ కుమార్ ను నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు తెలిపారు విద్యారంగ సమస్యల పైన నిరుద్యోగుల సమస్యల పైన పోరాటం చేయాలని ముఖ్యంగా నల్లమల్ల ప్రాంతంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ పిలుపును ముందుకుతీసుకుపోవాలని మారుతిసూచించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గాలిముడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బాధ్యతను అప్పగించినందున ధన్యవాదములు తెలియజేసారు. విద్యారంగ సమస్యల పరిష్కారం పైన రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక విధానాలపైన పోరాడుతానని తెలిపారు. ముక్యంగా పార్టీ బలోపేతం పైన కృషి చేస్తానని రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమం ప్రారంభం చేస్తానని తెలిపారు.

బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అండ!

చిన్నారుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

కలెక్టరేట్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసిన కలెక్టర్

మహబూబ్‌నగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి బ్యూరో):
బాలల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఉజ్వల భవిష్యత్తుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ



వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి చిన్నారికి జీవించే హక్కు, విద్యను పొందే హక్కు, ఆరోగ్యంగా ఉండే హక్కు, రక్షణ పొందే హక్కు ఉన్నాయని పేర్కొన్నారు. బాలల హక్కులకు ఎక్కడైనా భంగం కలిగితే పోలీసు, వైద్యారోగ్య, విద్య, న్యాయశాఖలతో పాటు మహిళా, శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలు అండగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని పిల్లలకు సూచించారు. వివిధ కారణాలతో తల్లిదండ్రులకు దూరమైన చిన్నారులను తిరిగి కుటుంబాలకు చేరువ చేసేందుకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాలల భద్రత, చట్టపరమైన హక్కులు, రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.
పిల్లలు తమ అభిరుచులు, ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా ఎదిగేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. చిన్నారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ వారికి తగిన అవకాశాలు కల్పించాలని తెలిపారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు వివిధ బాలల సంరక్షణ సంస్థల్లో చిత్రలేఖనం, పెయింటింగ్, సంప్రదాయ దుస్తుల ప్రదర్శన, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించినట్లు అధికారులు వివరించారు.
ఈ సందర్భంగా సీసీఐ విద్యార్థులు ఆలపించిన జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతం కలెక్టర్‌ను ఆకట్టుకున్నాయి. చిన్నారుల ఏకాగ్రత, ప్రతిభను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కార్యక్రమం సైతం అందరినీ అలరించింది.అనంతరం కలెక్టర్ చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కె.ఎస్. రవికుమార్, వివిధ బాలల సంరక్షణ సంస్థలకు చెందిన చిన్నారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

బ్లాక్‌స్పాట్ల గుర్తింపు, లైటింగ్,పార్కింగ్, పెట్రోలింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

వాహనదారులకు స్పష్టమైన మార్గసూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

గద్వాల నవంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):
రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శుక్రవారం



ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి,అక్కడ అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.జాతీయ రహదారులతో పాటు అంతర్రాష్ట్ర,గ్రామీణ రహదారుల్లో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.జాతీయ రహదారులపై పెండింగ్‌లో ఉన్న భద్రతా పనులను వేగంగా పూర్తి చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ఆదేశించారు.టోల్‌ప్లాజాలు,హోటళ్ల వద్ద సర్వీస్ రోడ్లపై వాహనాల పార్కింగ్‌ను నియంత్రించి,నిర్దేశిత ప్రదేశాల్లోనే వాహనాలను నిలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. టోల్‌ప్లాజాలు,ముఖ్యంగా రహదారి మలుపుల వద్ద అదనపు లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.అంబులెన్స్,పెట్రోలింగ్ సేవలను నిరంతరం అందుబాటులో ఉంచడంతో పాటు అత్యవసర సమయాల్లో టోల్‌ఫ్రీ సేవలు సమర్థవంతంగా పనిచేసేలా చూడాలన్నారు.ఎర్రవల్లి ఎక్స్‌రోడ్డు వద్ద జోగులాంబ గద్వాల జిల్లాను సూచించే బోర్డు ఏర్పాటు చేయాలని,అలంపూర్ జోగులాంబ ఆలయానికి వెళ్లే దిశ,దూరాన్ని స్పష్టంగా తెలిపే మార్గసూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.దీంతో జిల్లాకు వచ్చే భక్తులు, పర్యాటకులకు ఆలయానికి చేరుకోవడం సులభతరమవుతుందని తెలిపారు. రాయచూర్,అయిజ,గట్టు,ఎర్రవల్లి రహదారులను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు.హైవేలు,ప్రధాన రహదారులపై నిరంతర పెట్రోలింగ్,ట్రాఫిక్ పర్యవేక్షణ చేపట్టి అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం,అక్రమ పార్కింగ్ వంటి వాటిని కట్టడి చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు.ఆర్టీసీ బస్సులను ఎక్కడపడితే అక్కడ నిలపకుండా నిర్దేశిత బస్‌స్టాప్‌లలోనే ఆపేలా డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలన్నారు.హైవేలు,గ్రామీణ రహదారుల సమీపంలోని వైన్‌షాపులను ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.వైన్‌షాపుల వద్ద సరైన పార్కింగ్ సౌకర్యం కల్పించడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించేందుకు అవకాశం లేకుండా చూడడం, వ్యర్థాల నిర్వహణ,పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వైన్‌షాపుల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్టీఓ అధికారులు హైవేలు, ప్రధాన రహదారులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని,ముఖ్యంగా పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. పోలీస్,ఆర్టీసీ,ఆర్‌అండ్‌బీ,ఎన్‌హెచ్‌ఏఐ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రహదారి భద్రతను మరింత పటిష్టం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,అదనపు ఎస్పీ శంకర్,ఆర్‌అండ్‌బీ ఈఈ ప్రగతి,డీటీఓ రాధిక,జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

హలో రైతన్న.. చలో నల్లగొండ!

36వ ఆల్ ఇండియా కిసాన్ మహాసభలను జయప్రదం చేయండి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్. దేశ్యనాయక్

నాగర్ కర్నూల్ నవంబర్ 13 (ప్రజాజ్యోతి బ్యూరో)
నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న



36వ ఆల్ ఇండియా కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జీపు జాతను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్. దేశ్యనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ్యనాయక్ మాట్లాడుతూ.. నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాసభలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి రైతు సంఘం ప్రతినిధులు, జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కష్టజీవులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగం సంక్షోభం, రైతులకు గిట్టుబాటు ధరలు, పంటల నష్టాలు, రైతుల హక్కులు తదితర అంశాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి, భవిష్యత్తు రైతాంగ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.నవంబర్ 15న రైతులంతా నల్లగొండకు తరలివచ్చి 36వ ఆల్ ఇండియా కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పర్వతాలు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వర్ధం సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, ఆర్టీసీ కార్మికులు ఎస్. వెంకటయ్య, పర్వతాలు, రాములు, వెంకటయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి డి బాల్ రెడ్డి

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:
నవంబర్ 15 నుండి 18 వరకు నలగొండ పట్టణంలో జరిగే అఖిల భారత జాతీయ రైతు



సంఘం మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తుల కోసం రసాయనక ఎరువులు పురుగు మందులు విత్తనాల ధరలను అధిక మొత్తంలో పెంచి రైతుల వెన్ను విరుస్తున్నదని గత దశాబ్ద కాలంగా రైతులకు గిట్టుబాటు ధర అందిస్తామని అధికారంలోకి వచ్చి రైతులను మోసగిస్తూ న్నదని, గతంలో మూడు చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోగా దొడ్డి దారిన మళ్ళీ చట్టాలను అమలుపరిచేందుకు ప్రయత్నిస్తున్నదని కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టేందుకు రైతులు సన్నద్ధం కావాలని దేశవ్యాప్తంగా ఈ మహాసభలకు రైతు ప్రతినిధులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమ్ములు పరిచేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా కరువు మండలాలను ప్రకటించి చోద్యం చూస్తున్నదని ఖరీఫ్ లో వేసి ఎండిపోయిన పంటలకు వాతావరణం సహకరించక రబీలో విత్తనం వేయని పంట పొలాలకు వాణిజ్య పంటలకు ఎకరాకు 50వేల రూపాయలు సాధారణ పంటలకు 30 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని గత సంవత్సరం తీసుకున్న వ్యవసాయ రుణాలను రద్దుచేసి నూతనంగా వ్యవసాయ రుణాలను రైతులకు అందించాలని రైతు భరోసా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని గత మూడు నెలల నుండి రాష్ట్రంలో వేలాది మంది రైతులు మరణించిన వారికి ఐదు లక్షల బీమా పథకాన్ని వర్తింపజేయాలని నీటి లభ్యత ప్రాంతాలను గుర్తించి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ప్రవేశపెట్టి రైతులకు సాగునీరు అందించాలని, నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రేషన్ కార్డు ఉన్న వారికి మాత్రమే ఇందిరమ్మ బీమా పథకాన్ని అమలు చేస్తామని అనడం సరైంది కాదని గుంట భూమి ఉన్న ప్రతి రైతుకు ఇందిరమ్మ బీమా పథకాన్ని వర్తింపజేయాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డు లిస్టు కూలి బందు పథకాన్ని వారికి కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు పై డిమాండ్ల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు ఇంటికొక మనిషి ఊరికి ఒక బండి నల్లగొండ రండి నినాదంతో మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మహాసభల విజయవంతం కోరుతూ పోస్టర్ విడుదల చేసిన వారిలో రైతు సంఘం జిల్లా కమిటీ నక్క ఈశ్వర్, సిఐటియు నాయకులు ఆశన్న, కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు బాలస్వామి, మత్స్యశాఖ నాయకులు వెంకట్ స్వామి, సాయిబాబా, ప్రజా సంఘాల నాయకులు వెంకటేశ్వర్ గౌడ్, టప్ప నరసింహ, ఎర్ర వెంకటయ్య, కురువ ఉషన్, వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వద్దు - ఆరోగ్యమే ముద్దు

మండల వైద్యాధికారి డాక్టర్ రవితేజ
దేవరుప్పుల పీహెచ్‌సీలో పొగాకు రహిత అవగాహన కార్యక్రమం

దేవరుప్పుల,నవంబర్ 14(ప్రజాజ్యోతి):
పొగాకు మనిషిని నెమ్మదిగా చంపే విషం. సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ అలవాటు క్యాన్సర్‌కు దారితీస్తుందని తాగేవాడికే కాదు,పక్కనున్న కుటుంబ సభ్యులకు కూడా ముప్పే కావున పొగాకుకు దూరంగా ఉండండి" అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ పిలుపుని



చ్చారు.దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం పొగాకు రహిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవితేజ మాట్లాడుతూ పొగాకు వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు వస్తాయని చెప్పారు. పరోక్ష ధూమపానం వల్ల చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు ఎక్కువ ప్రమాదమని హెచ్చరించారు. అలవాటు ఉన్నవారు వెంటనే మానేసి ఆరోగ్యకర జీవనశైలి అలవర్చుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ కుటుంబానికి, గ్రామానికి అవగాహన కల్పించి పొగాకు రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఫోటోగ్రఫీ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు

దేవరుప్పుల, నవంబర్ 14(ప్రజాజ్యోతి):
ఫోటోగ్రాఫర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు అమృతం ఆంజనేయులు కుమారుడు అనిల్,మండల కార్యవర్గ సభ్యుడు సోమేష్ కుమార్తె సౌమ్యల వివాహ వేడుక శుక్రవారం మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్స్ లో జరిగగా ఈ వివాహ



వేడుకకు ఫోటోగ్రఫీ యూనియన్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు హాజరై నూతన వధూవరులు అనిల్, సౌమ్యలను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ యూనియన్ గౌరవ అధ్యక్షుడు నల్ల లక్ష్మీపతి, జిల్లా కార్యదర్శి బండారి యాదగిరి, కుటుంబ భరోసా కన్వీనర్ వీరు నాయక్, ఉపాధ్యక్షుడు నల్ల సతీష్, సోముల సతీష్, నల్ల నర్సింహులు, నల్ల సుధాకర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లా సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల, నవంబర్ 14(ప్రజాజ్యోతి): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు, ఫోటోగ్రాఫర్ గుమ్మడవెల్లి సోమేశ్ కూతురు సౌమ్య, అనిల్ వివాహ మహోత్సవం శుక్రవారం మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్స్ లో జరిగింది.ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి హాజరై అక్షింతలు



వేసి ఆశీర్వదించారు. "నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి. ఇద్దరూ అన్యోన్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని దీవించారు.వృత్తిలో, వ్యక్తిగత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు చింత రవి ఏలా సోమ సుందర్ కారుపోతుల భిక్షపతి పాత్రికేయులు ఈటూరు విజయ్ కుమార్ వేణుమాధవ్ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి బానోత్ నవీన్ నాయక్ తాటిపల్లి మహేష్ జోగు సోమనర్సయ్య సుడిగెల హనుమంతు ఆనంద్ రత్నాకర్ రెడ్డి మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

ప్రతి గ్రామ పంచాయతీలో వంద మందికి తగ్గకుండా ఉపాధి కల్పించాలి

డీఆర్‌డీఓ నాగపద్మజ
సంగెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల పరిశీలన

సంగెం,నవంబర్13(ప్రజాజ్యోతి):
మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ అభివృద్ధి పనులను డీఆర్‌డీఓ నాగ పద్మజ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాల్లో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించారు. ముందుగా కాపుల కనపర్తి గ్రామంలో వీబీ జీ రామ్ జీ పథకం కింద జరుగుతున్న ఫీడర్ కాలువ పనులను ఆమె పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ రోజుకు రూ. 308 వేతనం వచ్చేలా కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ పనులను తనిఖీ చేశారు.అక్కడి నుండి కాట్రపల్లి గ్రామానికి చేరుకున్న డీఆర్‌డీఓ, గ్రామంలో నిర్మాణంలో ఉన్న వీఓ భవన పనులను పరిశీలించి, నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్‌కు సూచించారు. అనంతరం ముమ్మిడివరం గ్రామంలోని చెరువు పూడికతీత పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు 100 మంది కూలీలకు తక్కువ కాకుండా పని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

వరికి బదులుగా ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రోత్సాహం
విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలి.. ఎఫ్‌ఆర్ఎస్‌తో నిరంతర పర్యవేక్షణ
యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిని అభినందించిన సీఎస్ సంజయ్ జాజు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):
రబీ 2026-27 సీజన్‌లో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో వరి సాగును తగ్గించి, పండ్లు, కూరగాయలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగు, సూక్ష్మ సేద్యంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్యాశాఖ, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, వీబీజీరాంజీ పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి:
రబీ సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేనందున వరి సాగును నివారించి, రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని సీఎస్ సూచించారు. పంటల వైవిధ్యీకరణ, ఖరీఫ్ పంటల ఉత్పాదకత పెంపు, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.



ధాన్యం కొనుగోళ్లలో రైతులకు నష్టం జరగకుండా చూడాలి:
ప్రైవేటు మార్కెట్‌లో జరుగుతున్న ధాన్యం



కొనుగోళ్లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించినప్పటికీ కనీస మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కనీస మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోకుండా చూడాలని స్పష్టం చేశారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని, రైతుల వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేలా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు.

విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలి:
పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ సూచించారు. ఎఫ్‌ఆర్ఎస్ ద్వారా హాజరును పర్యవేక్షిస్తూ ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు కనీసం 90 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల వారీగా హాజరు శాతాన్ని నిరంతరం సమీక్షించాలని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు మెరుగుపడితే విద్యార్థుల హాజరు కూడా పెరుగుతుందని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరైతే అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదలకు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

విద్యా సంస్థల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి:
రూసా 2.0, పీఎం ఉషా పథకాల కింద మొత్తం 41 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 8 పనులు పూర్తయ్యాయని, మరో 33 పనులు పురోగతిలో ఉన్నాయని సీఎస్ తెలిపారు. మంజూరైన నిధుల్లో 41 శాతం మాత్రమే ఖర్చు చేసినందున మిగిలిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్ల వ్యయంతో 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు రూ.625 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ పనులను కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించి వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రూ.1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని సూచించారు.

సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ప్రాధాన్యత:
ప్రభుత్వ అభివృద్ధి పనులు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులను కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నిర్దిష్ట గడువులోగా భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే అదనపు నిధులు కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు.

వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపాలి:
గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కల సమస్యను సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలని సీఎస్ సూచించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వీధి కుక్కలను గుర్తించి నిబంధనల ప్రకారం పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వీబీజీ రాంజీ ద్వారా నీటి సంరక్షణ పనులు చేపట్టాలి:
వీబీజీ రాంజీ పథకం కింద నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సూచించారు. గ్రామాల్లో నీటి సంరక్షణకు ఉపయోగపడే నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలని, కాలువలను శుభ్రం చేసి అవసరమైన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

హనుమకొండ కలెక్టర్‌ను అభినందించిన సీఎస్:
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠశాలల్లో మౌలిక వసతుల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల విద్యార్థుల నమోదు పెరిగిందని వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెరగడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిని అభినందించారు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ ఇదే విధంగా విద్యార్థుల నమోదును మరింత పెంచాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

నర్సంపేట నవంబర్ 13 (ప్రజా జ్యోతి) :
నర్సంపేట కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి రెండు కోట్ల మంది తెలంగాణ మహిళా సోదరీ మనులను అబద్ధపు హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.పుట్టిన పసిపాప దగ్గర నుండి పండు ముసలి అవ్వల వరకు తెలంగాణ మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా మభ్యపెడుతున్నారో అందరికీ అర్థమైంది.అయినా కూడా తెలంగాణ సమాజం మొత్తం కూడా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మహిళల కోసం ఏం ప్రకటించింది ఏం అమలు చేసింది ప్రతి మహిళకు ఉపయోగపడే నెలకు 2500 మరియు పెన్షన్లు 4000 ఇవ్వడం లాంటివి పక్కకు పెట్టి కేవలం 50 రూపాయలు వంద రూపాయల ఉచిత బస్సు పథకం పేరు చెప్పి మహిళలను ఎలా ఏ మారుస్తున్నారు ఎన్ని పథకాలు ఎగ్గొడుతున్నారు ఇప్పటికీ కూడా మహిళలను కోటీశ్వరులను చేస్తామని ఎలా ప్రగల్భాలు పలుకుతున్నారు ఒకసారి విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది.తెలంగాణ మహిళల పేరు చెప్పి ఉచిత బస్సు పేరు చెప్పి పదివేల కోట్ల (10000)రూపాయలు ఖర్చు అయిందని చెప్తున్న కాంగ్రెస్ వారిని డిపోల వారీగా తెలంగాణ మహిళలు లెక్కలు అడుగుతున్నారు చెప్పండి.మరి మీరు మహిళలను కోటీశ్వరులను చేయడానికి ప్రతి మహిళకు అభయ హస్తం పథకం కింద 2500 రూపాయలు ప్రతి నెల అందిస్తామని చెప్పారు కానీ ఇవ్వట్లేదు ఎప్పుడు ఇస్తారు చెప్పండి.అలాగే ప్రతి ఇంట్లో ఉండే వయస్సు పై పడిన ముసలవ్వలకు ఒంటరి మహిళలకు వితంతువులకు పెన్షన్ ప్రతినెల 4000 ఇస్తామని చెప్పారు మూడు సంవత్సరాలు గడుస్తున్న అతి గతి లేదు.ఇక కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కు సంబంధించి తులం బంగారం ముచ్చట అందరికీ తెలిసిందే తెలంగాణలో ఏ ఇంట ఆడపిల్ల పుట్టిన మహాలక్ష్మి పుట్టిందని భావిస్తారు అలా పుట్టిన ఆడపిల్ల కోసం బంగారు తల్లి పథకం ఇస్తామని సాక్షాత్తు మల్లికార్జున ఖర్గే గారు చెప్పారు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు అది చేయలేదు.చదువుకునే ఎస్సీ ఎస్టీ ఆడపిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్ మరియు ఆర్థిక సహకారం అన్నారు అది చేయలేదు.కుల మతాలతో సంబంధం లేకుండా 18 సంవత్సరాల నిండిన ప్రతి విద్యార్థినికి ఉచిత స్కూటీలు అన్నారు అలా విద్యార్థులను మోసం చేశారు



కాలేజీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వట్లేదు స్కాలర్షిప్ లో ఇవ్వట్లేదు ఈ కారణం చేత కళాశాలలో పిల్లల తల్లిదండ్రులు ఫీజులు కట్టి చదివిపిస్తున్నారు.మహిళలకు శక్తి క్రెడిట్ కార్డులు ఇస్తాం అన్నారు ఇచ్చారా అసలు ఈ హామీ మీకు గుర్తుందా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అన్నారు మరి రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కుటుంబాలకు అందుతుంది ఇప్పటివరకు ఈ పథకం కింద ఎంత మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో ఎంత అమౌంట్ జమ చేశారు కొంచెం లెక్కలు చెప్పండి,అని అడుగుతున్నారు తెలంగాణ మహిళ సోదరీమణులు అలాగే కేవలం మహిళా సోదరీమణులు మాత్రమే చేసే కొన్ని శాఖలు, అంగన్వాడీలకు18000 జీతం పెంచి ఇస్తామన్నారు ఆశా వర్కర్లకు 18000 జీతం పెంచి ఇస్తామన్నారు ఇప్పటివరకు ఏమైనా పెంచారా ఎందుకు పెంచలేదు చెప్తారా12, ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న మహిళా సి ఏ ల గురించి ఎప్పుడైనా ఆలోచించారా పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ లుగా పనిచేస్తున్న వారికి మీరు ఇచ్చే జీతం ఎంత మీరు పెంచి ఇస్తామని చెప్పిన జీతాలు ఎక్కడ ఎప్పుడు తెలంగాణ ప్రజలకు తెలియజేయండి. ఇలా చెప్పుకుంటా పోతే కాంగ్రెస్ వారు చెప్పిన అబద్ధాలు ఇంకా ఎన్నో.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మహిళ పురుషులతో సమానంగా కుటుంబాన్ని తీర్చిదిద్దడంలో పాలు పంచుకుంటుంది అలాగే కష్టపడుతుంది అలాంటి మహిళలకు, పుట్టిన పిల్లలకు,చదువుకుంటున్న పిల్లలకు, పెళ్లి చేసుకుంటున్న యువతులకు,ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు,కుటుంబ పోషణలో భాగస్వాములైన అన్ని రంగాల మహిళలకు, నిస్సహాయులకు,విధి వంచితులకు,వృద్ధులకు, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక వారి బాగోగులనుగాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి మరి తమ హక్కులుసాధించుకోవాలని విన్నవించుకుంటున్నాం.
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు మహిళల పక్షాన అన్ని వర్గాల ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అందరికీ న్యాయం జరిగే వరకూ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు.

వ్యవసాయ కూలీలపై వివక్షత చూపరాదు..!

ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి

సంగెం,నవంబర్13(ప్రజాజ్యోతి):
వ్యవసాయ కూలీలపై వివక్షత చూపరాదని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం బి.సి.ఐ ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి అన్నారు.గీసుకొండ





మండలంలోని ఊకల్ గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో పియు మేనేజర్ ఆయేషా ఏర్పాటు చేసినటువంటి జెండర్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...వ్యవసాయ కూలీలు పై వివక్షత చూపరాదని అదేవిధంగా గ్రామాలలో వ్యవసాయ అనుబంధ కూలీలకు అనునిత్యం వారికి సౌకర్యాలను రైతులు అందించాలని అంతేకాకుండా వ్యవసాయ కూలీలకు మధ్యాహ్న సమయంలో మంచినీటి సదుపాయాన్ని మరియు చేతుల పరిశుభ్రత కొరకై సబ్బులు ఏర్పాటు చేయాలని అన్నారు.అంతేకాకుండా వ్యవసాయ కూలీలపై అసంఘటిత చర్యలు చేపట్టినట్టయితే జెండర్ కమిటీకి తెలియజేసినట్లు అయితే ఈ జెండర్ కమిటీ తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఐ.ఎస్ ఆఫీసర్ అక్కల రమేష్ గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపాధ్యాయురాలు జెండర్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గం ప్రజలు రైతు ఉత్పత్తిదారుల సంఘం క్షేత్ర సిబ్బంది నాగరాజు,శ్రావణ్,రమా,సంగీత, రాజేందర్, అనిల్,స్వరూప,భవాని,విజయ్,వేణు అనిల్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ గంగాభవానీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

నాగదేవతకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, ఆకాశదీపం వెలిగించిన మహిళలు
ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న సంగెం ఆలయ ప్రాంగణం

సంగెం,నవంబర్13(ప్రజాజ్యోతి):
కార్తీక మాసం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని, సంగెంలోని శ్రీ గంగాభవానీ సమేత సంగమేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం నాగుల చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో జరిగాయి.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.నాగదేవతకు భక్తులు



పాలు,పుష్పాలు,పసుపు,కుంకుమ సమర్పించి భక్తిపారవశ్యంతో మొక్కులు చెల్లించుకున్నారు.తమ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,సంతాన క్షేమం కలగాలని నాగదేవతను ప్రార్థించారు.ఈచవితి సందర్భంగా నాగదేవతను పూజించడం




హిందూ సంప్రదాయంలో విశిష్టమైన ఆచారమని ఆలయ అర్చకులు అప్పే నాగార్జున శర్మ తెలిపారు.ప్రకృతిలోని సమస్త జీవరాశుల పట్ల గౌరవం,భక్తిభావం కలిగి ఉండాలని ఈ పర్వదినం తెలియజేస్తుందని ఆయన వివరించారు. పవిత్ర కార్తీక మాసం కావడంతో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆకాశదీపం వెలిగించి భక్తితో నమస్కరించుకున్నారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన అఖండ దీపజ్యోతి పూజా కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి,అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఆలయ ప్రాంగణమంతా భక్తుల నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అప్పే నాగార్జున శర్మ, మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరితో పాటు గ్రామ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గుడిబండలో 64 మందికి ఆసరా పింఛన్ల పంపిణీ

అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన సర్పంచ్ మందుల నాగయ్య

కోదాడ రూరల్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):
అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా గుడిబండ గ్రామంలో 64 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ





కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమని అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పింఛన్లు వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధుల సహకారంతో నిరంతరం పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, వార్డు సభ్యులు ఎర్రగాని నాగశేషు, దార అఖిల, ఎర్రమల రోజా, రాజుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ సభ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను
నిడమనూరులో పోస్టర్ ఆవిష్కరిస్తూ
లక్ష మందితో నల్గొండ లో భారీ బహిరంగ సభ
వేలాది మందితో రెడ్ షర్ట్ ,రెడ్ శారీస్ వాలంటీర్ల కవాతు
మూడు రోజులపాటు దేశవ్యాప్త రైతు ప్రతినిధులతో మహాసభలు

నిడమనూరు,నవంబర్ 13 (ప్రజాజ్యోతి):
పోరాటాల పురిటిగడ్డ, నిజాం నవాబును సైతం గడగడలాడించి బక్క రైతు చేత పట్టి దున్నిటోడికే భూమి అంటున్నా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షాన ఎర్రజెండా నాయకత్వంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించిన నల్లగొండ జిల్లా మరొక్కసారి ఎర్రగొండ మారి అఖిలభారత 36వ రైతు మహాసభలకు ఆతిథ్యం ఇవ్వబోతుందని నవంబర్ 16నుంచి 18 వరకు జరిగే



మహాసభలను,15న నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో లక్ష మందితో జరిగే భారీ బహిరంగ సభ, రెడ్ షర్ట్స్ వాలంటీర్ల కవాతు, భారీ ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను ప్రజలను రైతులను కోరారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో మహాసభల జయప్రదానికి పోస్టర్ ఆవిష్కరిస్తూ ఆయన మాట్లాడుతు దేశ స్వాతంత్రం ముందు బ్రిటిష్ వారితో, స్వాతంత్రానంతరం భూస్వాములు పెట్టుబడిదారులు జాకీర్దారులు జమీందారులు నిజాం నవాబులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వాన్ని కిసాన్ సభ పనిచేస్తుందని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం దేశ స్వాతంత్రాన్ని సార్వభౌమత్వాన్ని తాకట్టుపెట్టి అమెరికాతో స్వచ్ఛ ఒప్పందాలు కుదుర్చుకుంటూ దేశంలో వ్యవసాయ రంగానికి రక్షణ లేకుండా రైతుల పొట్ట కొడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొస్తుందని అన్నారు. దేశంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పైన కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాల పైన విదేశీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వల్ల రైతులకు ప్రజలకు జరుగుతున్న నష్టాలని ప్రజలకు రైతులకు వివరిస్తూ వ్యవసాయ రంగ కార్పొరేట్ ఈకరణ కొరకు ఏఐకేఎస్ పార్లమెంటులోనూ బయట పోరాడుతుందని అన్నారు. కేంద్రంలోని మోడీ నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా రైతులు ఢిల్లీ నడిబొడ్డున 13 నెలల పాటు చేసిన విరోచిత పోరాటానికి కేంద్ర ప్రభుత్వం తలవగక తప్పలేదని ఆస్ఫూర్తితో నల్లగొండలో జరిగే అఖిల భారత రైతు మహాసభలను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి జయప్రదం చేయాలని రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు గిట్టుబాటు ధర ఎరువులు సబ్సిడీలు సకాలంలో అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమల గురువయ్య ,మల్లీ కంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, వెంపటి మహేష్ ,నడ్డి నాగరాజు,తదితరులు ,పాల్గొన్నారు.

పొట్టిపాక రాములమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ఘన నివాళి

దేవరకొండ, నవంబర్ 13, (ప్రజా జ్యోతి) :
నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ పొట్టిపాక మురళీకృష్ణ తల్లి పొట్టిపాక రాములమ్మ మృతి పట్ల దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాములమ్మ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం పెద్దమునిగల్ గ్రామంలోని ఆమె స్వగృహానికి చేరుకుని పార్థివ దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పొట్టిపాక మురళీకృష్ణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, రాములమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కోతి యుగంధర్ రెడ్డి, లోకసాని కృష్ణయ్య, గిరి యాదయ్య, పులికంటి సుధాకర్, కేతావత్ హేమ్లా, నకిరేకంటి రజినీకుమార్, ఇంద్రావత్ శ్రీను, కొప్పుల సురేందర్ రెడ్డి, కేతావత్ కిషన్, రామావత్ మోహన్, నియోజకవర్గ రేషన్ డీలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ మండలంలో 1,150 మందికి కొత్త చేయూత పింఛన్లు

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, నవంబర్ 13, (ప్రజా జ్యోతి) :
గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త పింఛన్ కూడా మంజూరు చేయని నాయకులు నేడు పేదల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విమర్శించారు.
శుక్రవారం దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో దేవరకొండ మండలం, పట్టణానికి చెందిన 1,150 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను ఎమ్మెల్యే బాలు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు కొత్త పింఛన్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రుణాలు, సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. అలాగే మహిళల భద్రత కోసం



ఇందిరమ్మ భీమా, మహిళా సంఘాలకు అవసర మైన మౌలిక వసతుల కల్పనకు మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత పాలకులు పదేళ్లలో చేయలేని పనులను ప్రజా ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టడం కాకుండా, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రయీస్, మండల అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, దూదిపాల వేణుధర్ రెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, పట్టణ కౌన్సిలర్లు, మండల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కోదాడ నియోజకవర్గంలో నూతన చేయూత పింఛన్ల పంపిణీ
కొత్తగా 4,674 మంది అర్హులకు ఆర్థిక భరోసా
మొత్తం లబ్ధిదారుల సంఖ్య 41,794కు చేరిక: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్ నవంబర్ 13(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ పథకం కింద నూతనంగా మంజూరైన పింఛన్లను కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.శుక్రవారం కోదాడ





పట్టణంలోని ఆర్ఎన్వీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు కోదాడ పట్టణ పరిధికి చెందిన నూతన లబ్ధిదారులకు ఆమె స్వయంగా పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా, సామాజిక భద్రత కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.సమాజంలో ఆసరా కోరుకునే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు ఈ చేయూత పింఛన్లు ఎంతో అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని స్పష్టం చేశారు.నియోజకవర్గంలో పెరిగిన లబ్ధిదారుల సంఖ్య నియోజకవర్గంలో మొత్తం పింఛన్ లబ్ధిదారుల సంఖ్య 41,794కు చేరుకుందని, తద్వారా వేలాది కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు తూణం కృష్ణ, కొల్లా కోటి రెడ్డి, బాలేంద్ర, వివిధ శాఖల సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుందరి వెంకటేశ్వర్లు, దండా వీరభద్రం, గురుమూర్తి, కార్యకర్తలు, నూతన పింఛన్ లబ్ధిదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతుల రాకపోకలకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం

రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో రోడ్డు పనులు పూర్తి - ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, నవంబర్ 13, (ప్రజా జ్యోతి) :
రైతుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మౌలిక



సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి ఖిల్లా గుట్ట వెనుక భాగంలో ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లేందుకు ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రావెల్ రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన ఈ రహదారితో స్థానిక రైతులకు వ్యవసాయ భూములకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలను పొలాలకు తీసుకెళ్లేందుకు ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రైతులు ఎదుర్కొనే రవాణా ఇబ్బందులు తొలగి, వ్యవసాయ పనులు సజావుగా సాగేందుకు దోహదపడుతుందని అన్నారు.రైతుల అవసరాలను గుర్తించి వారి సమస్యల పరిష్కారానికి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, చిలువేరు కాశీనాథ్, ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రయీస్, మండల అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, దూదిపాల వేణుధర్ రెడ్డి, వడ్త్యా దేవేందర్, సంబంధిత అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టివివి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్15న స్మరకోపన్యాసం

నిడమనూరు,నవంబర్ 13(ప్రజాజ్యోతి)
:తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 15 నఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మరకోపన్యాస నిర్వహించినట్లు తెలంగాణ విద్యావంతుల వేదిక సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ కంచి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం స్వీయ అస్తిత్వం కోసం, ప్రజాస్వామ్య పరివర్తన కోసం కన్నీళ్ళు, రక్తం కలగలిసిన అసంఖ్యాక బలిదానాలను చేసింది. ఈ కోరికనే తన స్వీయజీవితాన్ని మండించి, మూడుతరాల ఉద్యమానికి వంతెనగా మారి తెలంగాణ లక్ష్యాన్ని తీరం చేర్చిన వైతాళికుడు ఆచార్య జయశంకర్ సర్ అని కొనియాడారు.స్వరాష్ట్రంలో ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజాస్వామికస్వేచ్ఛ సాధించుకుంటారని, తెలంగాణ చారిత్రక స్ఫూర్తి పునాదిగా అధికారాన్ని ప్రజలు నియంత్రిస్తారని ఆచార్య జయశంకర్ భావించారు. కాబట్టి విద్యావంతులు మౌనంగా ఉంటే భవిష్యత్తు సమాజాన్ని కాపాడలేమని, గతంలో చేసిన త్యాగాలకు విలువ ఉండదని, ఉద్యమాల విలువలకు సమాజంలో నీడ ఉండదని, తెలంగాణ ఏర్పాటు అనంతరం కూడా అంతర్గత దోపిడీ విధానాలను కొనసాగుతాయని, నిరంతరం పోరాటం చేయగలిగే చైతన్యవంతమైన పౌర సమాజం తెలంగాణలో ఎల్లకాలం ఉంటుందని



జయశంకర్ సార్ విశ్వసించిందు . ఈ దోపిడీ విధానాలను ఎదుర్కొనేందుకు మరింత పదునైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. ఆ ఆశనే 2004లో ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం వారి అధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం స్వయం పాలన పేరు మీద గత పాలకుడు చేసిన మోసాలను, ఉద్యమ పీఠికను విధ్వంసం చేసి వారి కోసం ఉద్యమించిన తీరును విప్పిచెప్పింది. ఉద్యమ సంస్థలను, ఉద్యమకారులను సంఘటితం చేసి ఆ నియంతను తొలగించడంలో టి.వి.వి విశేష కృషి చేసిందని ప్రస్తుత ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత విధానాలను, విధ్వంసక అభివృద్ధి నమూనా పై అంతే స్థాయిలో పోరాడుతుంది .ఈ క్రమంలో ఉద్యమ ఆకాంక్షలని సాధించుకోవడానికి కూడా జయశంకర్ సార్ ప్రభోదించిన ఉద్యమ స్ఫూర్తి ఏకైక మార్గం అని విశ్వసిస్తుందని అన్నారు. మరోవైపు బహుళత్వ భారతదేశాన్ని అసహన సమాజంగా మార్చివేయడం కోసం తరాలుగ పోగుచేసుకున్న మహత్తర భారతీయభావనను కేంద్రపాలకులు చిదిమివేస్తున్నారు. ఈ దేశ నేల, నీరు, అడవులు, కార్మిక మానవ శక్తులను తన స్వదేశీ, విదేశీ కార్పోరేట్ మిత్రులకు అప్పనంగా కట్టబెడుతూనే ఇక్కడి ప్రజల ధార్మిక జీవితాన్ని కూడ తన ఆధీనంలోకి తీసుకుంటున్నారు. ఈ పరిస్థితులలో తమ హేవభావాల చాటున కప్పివేయబడిన కుయుక్తులను బయటపెట్టేందుకు ప్రయత్నించిన వ్యక్తులను, పౌరసమాజాన్ని రక్తపు మడుగులలోకి, భయ సంస్కృతిలోకి, మౌన లొంగుబాటులోకి పంపుతున్నారు. సమాజాన్ని చీకట్లు కమ్మేస్తున్నప్పుడు, ఆధిపత్య శక్తులు పంజావిసురుతున్న విధ్వంసక పాలనా విధానాలను ప్రతిఘటించకపోతే ఈ దేశాన్ని, ఉదాత్త విలువల రాజ్యాంగాన్ని, ఉద్యమ ఆకాంక్షలను రక్షించుకోలేము. అంతేగాక సమాజ పరివర్తన పాదాలు వెనక్కి విరిచివేయబడతాయి. అందుకే ఈ పాలనావిధానాలను ఎదురిద్దాం. సంఘటితంగా, సమన్వయంతోనూ, సమాంతరంగా పనిచేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన తోవలో పనిచేసే వారిని కలుపుకోవడానికైనా వారితో కలిసి నడవటానికైనా చారిత్రక ప్రాధాన్యత, వర్తమాన పోరాటగరిమ కలిగిన సంస్థగా తెలంగాణ విద్యావంతుల వేదిక చిత్తశుద్ధితో కృషి చేస్తుంది అని అన్నారు.ఈ ప్రయత్నంలో భాగంగానే ఈ సారి కూడ జయశంకర్ సార్ 15 వ స్మారకోపన్యాసాన్ని నవంబర్ 15న నిర్వహించడం జరుగుతుంది.ఈ సదస్సు కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జర్నలిజంలో అనుభవాలు కలిగిన "ది వైర్" వ్యవస్థాపక సంపాదకులు సిద్ధార్థ వరదరాజన్ తో పాటు సీనియర్ జర్నలిస్టు ఉమా సుధీర్ లు ప్రసంగించనున్నారు.తెలంగాణ ఉద్యమకారులు ప్రజా,కుల సంఘాల పెద్దలు, మేధావులు,యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ఆలేరు నవంబర్ 13(ప్రజా జ్యోతి):
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బిజెపి మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ యార్డ్ ,షరాజీ పేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతన్నలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం





చేశారు. నాణ్యతలేని కరెంటు కొరతతో కోతులతో రైతన్నలు ఎన్నో కష్ట నష్టాలను ఓర్చుకుంటూ పంట పండించి విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రైతన్నలను నట్టేట ముంచడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నానా కష్టాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లాలలో వరి ధాన్యం రాశులతో వడ్లు కొనుగోలు చేయాలని అధికారులను ప్రాధేయపడుతూ రైతులు కంటతడి పెడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వారం రోజుల్లో కాంటాలు పెట్టి ఒడ్లు కొనుగోలు చేయకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ను ఆలేరులో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ కౌన్సిల్ నెంబర్ వడ్డేమాన్ నరేందర్ జిల్లా కిషన్ మోర్చా నాయకులు తునికి దశరథ పూల హనుమంతు కంతుల శంకర్ ప్రధాన కార్యదర్శిలు ఏలగల వెంకటేష్ సుంకరి సృజన్ శేషత్వం అమరేందర్ మాజీ పట్టణ బడుగు జాంగిర్ కార్యదర్శులు బైరి మహేందర్ గౌడ్ సిహెచ్ నాగరాజు బీజేవైఎం మండల అధ్యక్షుడు మంత్రి సాయి ప్రసాద్ నాయకులు కల్లెం యాదగిరి బీజాని కొమరయ్య సుక్కరాజు స్వామి గాజుల సారయ్య అంజయ్య కట్టెగుమ్ముల లక్ష్మారెడ్డి దూడల అఖిల్ పెండ్యాల దుర్గ ప్రసాద్ రైతులు కుమ్మరి నరసింహులు లక్ష్మి సీస రేణుక యాదగిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ఆలేరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం తే ర్యాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ మంత్రి లతా స్వామి నిర్వహించగా లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాజా మోహన్ , జిపిఓ మహేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, నాయకులు కంచర్ల శ్రీకాంత్ భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సక్కుబాయి ,శ్రీను, రజిత కనకరాజు రమ్య



శ్రీ భాష్యం పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాలు

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 13: బాల్కొండ మండలం లోని శ్రీ భాష్యం పాఠశాల లో చాచా నెహ్రూ జన్మదిన బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహించి పలు సంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పండెంట్ భూస రత్నాకర్, ఉపాధ్యాయినులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

★ కామారెడ్డిలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాజ్యోతి) పెండింగ్ ఫైన్లు కట్టించి, నంబర్ ప్లేట్లు బిగించిన పోలీసులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు హెచ్చరిక కామారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి ప్రధాన రహదారులపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న వాహనాలను నిలిపివేసి, వాహనదారులకు జరిమానా విధించడమే కాకుండా అక్కడికక్కడే నంబర్ ప్లేట్లను బిగించారు. అలాగే, పట్టుబడిన వాహనాలపై గతంలో ఉన్న పెండింగ్ చలాన్లను (ఫైన్లు) ఆన్‌లైన్‌లో తనిఖీ చేసి వాహనదారుల చేత కట్టించారు. మరోసారి నంబర్ ప్లేట్లు లేకుండా పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా, తల్లిదండ్రులు మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పట్టణంలో ఈ తనిఖీలు ఇకపై నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు.



టీఆర్ఎస్‌కు జోష్..

సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో 30 మంది యువకుల చేరిక

ప్రజాజ్యోతి, లింగంపేట్ నంబర్ 13 లింగంపేట్ పట్టణంలో టీఆర్ఎస్ పార్టీకి యువత నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఎల్లారెడ్డి నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో లింగంపేట్ పట్టణానికి చెందిన సుమారు 30 మంది యువకులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఠాగూర్, ఒడ్డే మహేష్, సుప్పల నారాయణ, బోనాల్ మాణిక్యం, చాకలి అశోక్, అరవింద్,నాగరాజు, సాయిలు, బెస్త పోచయ్య, కాశీరాం, రాజుతో పాటు పలువురు యువ నాయకులకు సంపత్ గౌడ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. యువ నాయకుల చేరికతో లింగంపేట్‌లో పార్టీకి మరింత ఉత్సాహం, బలం చేకూరిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల అధ్యక్షుడు పోకల సాయిరాం, జిల్లా యువజన అధ్యక్షుడు జైల్ సింగ్, మహిళా అధ్యక్షురాలు సావిత్రి, కార్యదర్శి మహేందర్, మండల సీనియర్ నాయకులు రమేష్, ఆరీఫ్, సంగయ్య, రాహూఫ్, ఖాజా, శ్రీరామ్, చాకలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష ఫీజుల

పేరుతో ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

★ అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

బోధన్: (ప్రజా జ్యోతి) నవంబర్ 13: పదో తరగతి పరీక్ష ఫీజుల పేరుతో విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ (ఏ+వూ) బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదో తరగతి పరీక్ష ఫీజు రూ.125 మాత్రమే ఉండగా, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పరీక్ష ఫీజుల పేరుతో విద్యార్థుల నుంచి రూ.1,000 నుంచి రూ.2,000 వరకు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. పరీక్ష ఫీజుల పేరుతో పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపడం అన్యాయమని అన్నారు.



పరీక్ష ఫీజుల పేరుతో అధిక మొత్తంలో వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిర్ణీత పరీక్ష ఫీజు మినహా అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి చెల్లించాలని కోరారు. లేని పక్షంలో ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి (ణజుూ) మరియు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ విద్యార్థి పరిషత్ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాటం చేస్తుందని, విద్యార్థులకు అన్యాయం జరిగితే అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పక్షి నెమలిని చంపిన ఐదుగురిని అరెస్టు చేసిన బాల్కొండ ఎస్సై

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 13 : బాల్కొండ మండల కేంద్రంలోని ఉదయం 6 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు బాల్కొండ శివారు ప్రాంతంలో సమాచారం మేరకు నేను యాసిర్ అర్ఫాద్ ఎస్సై బాల్కొండ మరియు నాతో పాటు బాల్కొండ పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేయుచుండగా ఇండియన్ పెట్రోల్ బంక్ వెనకాల గుర్తు తెలియని వ్యక్తులు జాతీయ పక్షి అయిన నెమిలిలను వేటాడుచున్నారని సమాచారం లాగా అట్టి సమాచారం మేరకు మేము ఇండియన్ పెట్రోల్ బంక్





వెనకాల చేరుకొని గమనిస్తుండగా కొంతమంది వ్యక్తులు ఒక తెల్లని సంచి పట్టుకొని వస్తుండగా మేము వారిని చూసి ఆగమని ఇదేమిటని అడగగా వారు మిమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నం చేయుచుండగా మేము వారిని పట్టుకుని వాళ్ల పేర్లు అడగగా మొదటి వ్యక్తి పేరు సంగీల నరసింహ రెండవ వ్యక్తి మేరీ కల్ అంకం రావు మూడవ వ్యక్తి మేకల రామయ్య నాలుగవ వ్యక్తి మెలిక కళ్యాణ్ ఐదవ వ్యక్తి మెరికా అంకంరావు తెల్ల సంచిలో చూడగా అందులో రెండు నెమలి చనిపోయి ఉన్నవి మరియు ఒక టార్చ్ లైట్ ఒక బ్యాటరీ మరియు వేటలకు సంబంధించి వల కూడా వారి దగ్గర ఉన్నది దీన్నిబట్టి వీరు అడవి జంతువులను పశువులను వేటాడే గ్యాంగ్ల పరిగణించడం జరిగినది. అక్కడే పంచనామా నిర్వహించి పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి ఇట్టి జాతీయ పక్షి అయిన నెమలిని చంపిన ఐదుగురు వ్యక్తులపై వైల్డ్ లైఫ్ అనిమల్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ ఆర్మూర్ ముందు హాజరు పరచడం జరుగుతున్నది



ఇకనుండి ఎవరైనా అడవి జంతువులను గాని వన్య ప్రాణులను గాని వేటాడితే తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును.

మంచిర్యాల తండా గ్రామపంచాయతీ భవనాన్ని శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వాస్

సంగారెడ్డి ప్రజా జ్యోతి నవంబర్ 13 సంగారెడ్డి జిల్లావట్టిపల్లి మండలం మంచిర్యాల గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమాన్ని సర్పంచ్ జ్యోతి మోహన్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వాస్ గారు ఆత్మ కమిటీ చైర్మన్ కచ్చర్ రావు మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వినయ్ గౌడ్ పార్టీ అధ్యక్షులు వెంకట గారు వట్ పల్లి సర్పంచ్ రవిగారు గోరేకల్ లింగ రెడ్డిగారు మాజీ ఎక్స్ ఎంపీపీ విటల్ గారు మాజీ ఎంపిటిసి శంకరప్ప గారు వఱ ఖఎఇ డైరెక్టర్ దిగంబర్ రావు గారు గారు యువ నాయకులు ప్రవీణ్ గౌడ్ పోచయ్య శ్రీనివాస్ రెడ్డి గ్రామ సెక్రెటరీ రమేష్ గారు ఉప సర్పంచ్ సునీత షర్వన్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అండగా ఎమ్మెల్యే మాణిక్ రావు

★ లబ్ధిదారులకు ఎల్ఓసి పత్రాల అందజేత

జహీరాబాద్, నవంబర్ 13(ప్రజా జ్యోతి న్యూస్) వైద్య చికిత్స నిమిత్తం న్యాల్కల్ మండల మెటల్ కుంట గ్రామానికి చెందిన అలిగి బాగమ్మ గారికి ₹.2,000 /- విలువ గల ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను క్యాంపు కార్యాలయంలో అందజేసిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అత్యవసర పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం పొందలేని ప్రజలకు ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతగా భావించి అర్హులైన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, హోతి బి గ్రామ సర్పంచ్ మచ్చేందర్, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, పీటర్ తదితరులు పాల్గొన్నారు.



ఫతేపూర్‌లో ఉచిత టీబీ ఎక్స్‌రే వైద్య శిబిరం

★ టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి: వైద్య సిబ్బంది

కల్హేర్,13.నవంబర్.ప్రజాజ్యోతి: కల్హేర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో శుక్రవారం ఏసీఎఫ్ (యాక్టివ్ కేస్ ఫైండింగ్) కార్యక్రమంలో భాగంగా ఉచిత టీబీ ఎక్స్‌రే వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్థులకు ఉచితంగా ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి, క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ టీబీ వ్యాధిపై ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని, సరైన సమయంలో వ్యాధిని గుర్తించి వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ ప్రకాష్, హెచ్ఐ రామచందర్, ఏఎన్ఎం కవిత, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



జహీరాబాద్ చెరుకు రైతులకు త్వరలో తీపి కబురు

★ రూ.5000 మద్దతు ధరపై కేన్ కమిషనర్ సానుకూల హామీ

జహీరాబాద్, నవంబరు 13(ప్రజా జ్యోతి న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్ ప్రాంత చెరుకు రైతులకు త్వరలోనే ప్రభుత్వం నుంచి తీపి కబురు అందనుంది. చెరుకు మద్దతు ధరను టన్నుకు రూ. 5000/- గా నిర్ణయించా లని కోరుతూ జహీరాబాద్ రైతుల బృందం సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర కేన్ కమిషనర్ నర్సిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం పెరుగుతున్న సాగు ఖర్చులు, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వారు కమిషనర్ దృష్టికి తీసు కెళ్లారు. ఆరుగాలం



కష్టపడుతున్న చెరుకు రైతులకు మద్దతు ధర రూ. 5000/- ఇస్తేనే గిట్టుబాటు అవుతుందని, తక్షణమే ఈ మేర ధరను ప్రకటించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతుల విన్నపాలపై కేన్ కమిషనర్ నర్సిరెడ్డి సానుకూలంగా స్పందించారు. రాబోయే 3-4 రోజుల్లో చక్కెర ఫ్యాక్టరీల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం సంబంధిత శాఖా మంత్రు లతో విస్తృతంగా చర్చించి, మద్దతు ధర పెంపుపై జహీరాబాద్ ప్రాంత రైతులకు త్వరలోనే తీపికబురు అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జగన్నాథ్ రెడ్డి మరియు జహీరాబాద్ నియోజకవర్గ చెరుకు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినుల భద్రతకు షీ బాక్సులు

★ సమస్యలు, వేధింపులపై రహస్యంగా ఫిర్యాదు చేసే అవకాశం



రాయికోడ్ నవంబర్ 13(ప్రజా జ్యోతి): విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలు,వేధింపులను ఎలాంటి భయం లేకుండా, తమ గుర్తింపును గోప్యంగా ఉంచుతూ పోలీసుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రతి పాఠశాలలో షీ బాక్సులను ఏర్పాటు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ చైతన్యకిరణ్ తెలిపారు.సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు పాఠశాలల్లో షీ టీమ్స్ సహకారంతో షీ బాక్సులను ఏర్పాటు చేశారు.



ఇందులో తెలంగాణ మోడల్ స్కూల్,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, అల్లాపూర్ గురుకుల పాఠశాల, శ్రీ వివేకానంద హైస్కూల్,రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాలలు ఉన్నాయి.ఈ సందర్భంగా షీ టీమ్స్ సిబ్బంది విద్యార్థినులకు మహిళలు, బాలికల భద్రత,వ్యక్తిగత రక్షణ, ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులు,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలు, వేధింపులను షీ బాక్సుల ద్వారా రహస్యంగా తెలియజేయవచ్చని ఎస్‌హెచ్‌ఓ సూచించారు.అందిన ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాలికలు ఎలాంటి భయం లేకుండా విద్యను అభ్యసించేలా సురక్షిత వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, వారి భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

కల్హేర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కల్హేర్, నవంబర్ 13, ప్రజాజ్యోతి: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్హేర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ఉపాధ్యాయ, అధికారుల పాత్రలను పోషిస్తూ పాఠశాల పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా కె. అశ్విని, జిల్లా విద్యాశాఖ అధికారిగా డి. ఇందు , ప్రధానోపాధ్యాయురాలిగా డి. దీప్తి వ్యవహరించారు. విద్యార్థులు అధికారుల పాత్రలు పోషిస్తూ పాఠశాల నిర్వహణ, విద్యా పరిపాలనపై అవగాహన పెంపొందించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సంజీవ్ కుమార్, ఉపాధ్యాయుల సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థులు అధికారుల పాత్రలు పోషిస్తూ పాఠశాల నిర్వహణ, విద్యా పరిపాలనపై అవగాహన పెంపొందించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సంజీవ్ కుమార్, ఉపాధ్యాయుల సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

గిరిజన పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా

★ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్ 13 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : గిరిజన పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండాఅని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..గిరిజన హక్కుల కోసం







బ్రిటిష్ పాలకులపై వీరోచితంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజనుల ఆరాధ్య దైవంభగవాన్ బిర్సా ముండా అని కొనియాడారు.బిర్సా ముండా గిరిజనుల హక్కులు, ఆత్మ గౌరవం, స్వయం పాలన కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. బ్రిటిష్ పాలకుల దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి ఉద్యమాన్ని నడిపించారని తెలిపారు. ఆయన చేసిన పోరాటం, త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలి చిపోతాయని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతి,విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిర్సా ముండా ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ, ఆయన స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు.అనంతరం బిర్సా ముండా జయంతి సందర్భంగావివిధపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేమంటోలు, సర్టిఫికెట్లు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ,సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం

★ ఏఎంసి చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

★ వాసవి కాటన్ ఇండస్ట్రీస్‌లో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

చేర్యాల,నవంబర్ 13 (ప్రజాజ్యోతి): రైతులు పండించిన పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. శు క్రవారం చేర్యాల పట్టణంలోని వాసవి కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు





దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులు పండించిన పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందేలా కొనుగోలు కేంద్రం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోయిని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, డీసీసీ ఉపాధ్యక్షుడు పూర్మ ఆగంరెడ్డి, చేర్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంజె మల్లేశం, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, కొమురవెల్లి మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, మద్దూరు మండల అధ్యక్షుడు మారెళ్ల భాస్కర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, నల్లపోచమ్మ దేవస్థానం చైర్మన్ గూడెపు మహేష్, కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సనాది భాస్కర్, మార్కెట్ డైరెక్టర్లు జంబుల వెంకటరెడ్డి, సందిటి లక్ష్మి, ఆరే వెంకట్ నారాయణ, మహిపాల్ రెడ్డి, ఇరుగు ప్రకాష్, దుద్దెల్ల కృష్ణ, గొల్లపల్లి శ్రీనివాస్, లకావత్ యాదగిరి, పాల్తీయ రమేష్, మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, తడక లింగం, చింతల మల్లేశం, నీరటి భాస్కర్, చాట్ల శ్రావణ్, నీరటి కిషోర్, గూడ నాగశేఖర్ రెడ్డి, అండె నాని, మల్లిగారి నర్సింలు, మల్యాల వేణు, పోతురాజు, బస్వరాజు యాదగిరి, గుడ్ల చంద్రం, పశ్చిమడ్ల సత్యనారాయణ గౌడ్, కల్లాటి సురేష్, ఎండీ ఖలీం, పాషాబుద్ది చంద్రయ్య, దేవరాజు సత్యం, బచ్చల శ్రీనివాస్, బోదాసు బాబు, ఆరుట్ల వినీత్, ఖాత శ్రీనివాస్, కాశెట్టి ఉపేందర్, మహేందర్, మెరుగు శ్రీధర్, ఎండీ నౌషద్, గుజ్జు రవి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ముదిరాజ్ సంఘం ఆర్థిక చేయూత

గజ్వేల్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి ముదిరాజ్ సంఘం ఆర్థిక సహాయం అందజేశారు.శుక్రవారం గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధికి చెందిన నిరుపేద కుటుంబం పేర్ల రాజు హమాలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవారు.ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందారు.దీంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్‌తో పాటు పిట్ల ఆంజనేయులు, కొట్టాల శ్రీనివాస్, చింత శ్రీనివాస్ తదితరులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.4,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వారితో పాటు నాగుల శివ



ముదిరాజ్, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, మానవతా దృక్పథంతో సహాయం చేయాలన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

★ 50 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలి

★ ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివలింగ కృష్ణ

గజ్వేల్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివలింగ కృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం గజ్వేల్ కార్మిక శాఖ కార్యాలయంలోని ఏఎల్‌ఓకు, సిద్ధిపేటలో ఏసీఎల్‌కు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా శివలింగ కృష్ణ మాట్లాడుతూ,భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు రూ.5 వేల పింఛన్ మంజూరు చేయాలని కోరారు. నిరుపేద కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేటీకరించే చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డులో జమ అయిన కార్మికుల నిధులు దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని, కార్మికుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని, ద్విచక్ర వాహనాల కొనుగోలుకు 100 శాతం రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ కార్మిక సంఘం నిరంతర పోరాటాల ఫలితంగా సాధారణ మరణానికి ఇచ్చే పరిహారాన్ని రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు ఇచ్చే పరిహారాన్ని రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచేలా కృషి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు సీరుల కనకయ్య, నాయకులు కొండకింది పోచయ్య, జాలగామ నర్సింలు, స్వామి, ఆర్ఎన్ఆర్ కాలనీ అధ్యక్షుడు జంగిటి మల్లేశం, పేట బాబు, మొట్ట శీను, మల్లేశం, భిక్షపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





రబీ సాగులో నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలి

★ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు

★ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి

★ ధాన్యం కొనుగోళ్లలో రైతులకు కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందాలి

★ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్య, భూసేకరణ, బిబిజి రామ్ జి,వీధికుక్కల

★ నియంత్రణపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్

నవంబర్ 13 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : రాబోయే రబీ 2026-27 సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉ ంచుకుని పంటల సాగుప్రణాళిక రూపొందించాలని,ా ైతులనుప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జుసూచించారు. ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని పరిస్థితుల నేపథ్యంలో వరి సాగును నివారించి ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశించారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్యాశాఖ, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, వివిజి రామ్ జి పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ పలు అంశాలను సమీక్షించారు. మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , సమీకృత జిల్లా కార్యాలయా ల సముదాయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగు..

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

రబీ 2026-27 సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేనందున వరి సాగును నివారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు సూచించారు. రైతులను ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లించాలని, సూక్ష్మ సేద్య విధానాలనుప్రోత్సహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ, ఖరీఫ్ పంటల ఉత్పాదకత పెంపు, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

రైతులు నష్టపోకుండా చూడాలి

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుతో కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర పథకాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు నష్టంజరగకూడదు

ప్రస్తుతం ప్రైవేటుమార్కెట్‌లో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం



విక్రయించినప్పటికీ కనీస మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కనీస మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోకుండా చూడాలని స్పష్టం చేశారు.అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనుగోళ్లకు సిద్ధంగా ఉంచాలని, రైతులందరి వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం సేకరణ ప్రక్రియను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు హాజరు పెంచాలి..

పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలివిద్యాశాఖపై సమీక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ సూచించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరును పర్యవేక్షించాలని, విద్యార్థుల హాజరు కనీసం 90 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాలల వారీగా విద్యార్థులు, ఉ పాధ్యాయుల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా సమీక్షించాలని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు మెరుగ్గా ఉంటే విద్యార్థుల హాజరు కూడా పెరుగుతుందని, క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ అభ్యసన వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

విద్యా మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలి

రూసా 2.0, పీఎం ఉషా పథకాల కింద మొత్తం 41 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 8 పనులు పూర్తయ్యాయని, మరో 33 పనులు పురోగతిలో ఉ న్నాయని సీఎస్ తెలిపారు. మంజూరైన నిధుల్లో ఇప్పటివరకు 41 శాతం మాత్రమే ఖర్చు చేసినందున మిగిలిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

పీఎం శ్రీ పథకాల నిధులు..

సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద మంజూరైన నిధులను కూడాపూర్తిస్థాయి లో వినియోగించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్ల వ్యయంతో 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్





పాఠశాలల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు రూ.625 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. పనుల పురోగతిని కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షిస్తూ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.అదేవిధంగా రూ.1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణలో జాప్యం ఉండకూడదుప్రభుత్వ అభివృద్ధి పనులు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సీఎస్ సూచించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులను కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు నిధులు కూడా మంజూరు చేస్తామని తెలిపారు.

వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు..

గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కల సమస్యను సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకుఅనుగుణంగా పరిష్కరించాలని సీఎస్ సూచించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వీధి కుక్కలను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటిని పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వివిజి రామ్ జి కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత..

వి బి జి రామ్ జి పథకం కింద చేపట్టే పనులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, గ్రామాల్లో నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సూచించారు. నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడే పనులను విస్తృతంగా చేపట్టాలని, అన్ని కాలువలను శుభ్రం చేసి అవసరమైన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి జో.జి, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, డీ.ఈ.ఓ రాజు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

★ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి ★ మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

నవంబర్ 13 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శు క్రవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రేవ్, నాన్‌గ్రేవ్, మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసులతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. ప్రతి కేసులో పక్కా సాక్ష్యాధారాలు సేకరించి, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేయాలని, దర్యాప్తు పూర్తి చేసి సకాలంలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు.మిస్సింగ్ కేసుల్లో బాధితుల ఆచూకీ గుర్తించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని, ఎన్‌బీడబ్ల్యూ కేసుల్లో వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే



వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తనిఖీల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు.నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలు



నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. ప్రజల్లో భద్రతా భావాన్నిపెంపొందించేందుకు ప్రతిరోజూ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో పోలీసు నిఘా పెంచాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సమర్థ వంతంగా విధులు నిర్వర్తించిన 34 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రమేష్, వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి ప్రతిభ చాటిన విద్యార్థికి సన్మానం

కౌడిపల్లి నవంబర్ 13 ప్రజాజ్యోతి: ఈనెల ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ విభాగంలో జాతీయస్థాయి ప్రతిభ చాటిన ఆర్ గణేష్ వెల్మకన్న విద్యార్థి ను ఆ గ్రామ సర్పంచ్ శివ లీల సతీష్ కుమార్ శుక్రవారం శాలువాతో సన్మానించి ఐదు వేలు నగదు ప్రోత్సాహం అందజేశారు. శుక్రవారం వెల్మకన్న ఉన్నత పాఠశాలలో బాల గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ హాజరయ్యారు . అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వెల్మకన్న గ్రామం జాతీయస్థాయిలో పేరు రావడానికి కారకుడైన గణేష్





ను సన్మానించినందుకు చాలా గర్వంగా ఉంది అన్నారూ. ఇలానే ఆటలలో, చదువులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వెల్మకన్న పాఠశాల విద్యార్థులకు ఇలానే నగదు ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు చిల్డ్రన్ డే సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి ఎచ్ ఏం మరియు ఉపాధ్యాయులు పూల మాల వేసి నెహ్రూ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులకు గేమ్స్ పెట్టీ ప్రైజ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభు, వార్డ్ సభ్యులు గణేష్ ,శత్రు ,వహీదాబేగం కార్యకర్తలు రజాక్, సాయి ,నవీన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజ, పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటకు నిప్పు.. రైతు కుటుంబానికి తీరని నష్టం!

కష్టపడి పండించిన పంటను కళ్లముందే బూడిద చేసిన దుండగులు

రూ.1.50 లక్షల ఆస్తి నష్టం.. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలి వేడుకోలు



మోమిన్ పేట్ నవంబర్ 13 ప్రజాజ్యోతి):
మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. భర్త మరణించడంతో కుటుంబ భారాన్ని మోస్తూ తనకున్న పొలంలో కష్టపడి మొక్కజొన్న పంట సాగు చేసిన కంకంటి వెంకటమ్మ (భర్త పాపయ్య)కు గుర్తుతెలియని దుండగులు తీరని నష్టం కలిగించారు. పంటను కోసి కుప్పలుగా పెట్టిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పంట పూర్తిగా దగ్ధమైంది. దీంతో సుమారు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పంట ద్వారా సుమారు 65 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశించానని, ఎంతో కష్టపడి పండించిన పంట కళ్లముందే బూడిద కావడంతో కన్నీరుమున్నీరవుతున్నా నని తెలిపారు. భర్తను కోల్పోయి వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న తన కుటుంబానికి ఈ ఘటన కోలుకోలేని దెబ్బ అని, ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆమె వేడుకున్నారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై భరత్ భూషణ్, తహసీల్దార్ మునిరొద్దీన్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. దోషులను గుర్తించి పట్టుకుని బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. కష్టపడి పండించిన పంటను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధితురాలిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆమనగల్లు మండలానికి నూతనంగా 2004 పింఛన్లు మంజూరు

ప్రజా జ్యోతి ఆమనగల్లు: ఆమనగల్లు మండలంలో అర్హులైన 2004 మందికి నూతన పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీవో జైరాం విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారు లకు శనివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులు ప్రజాప్రతి నిధుల సమక్షంలో పింఛన్ కార్డులను అందజేయనున్నారు. ఈ మండలానికి మంజూరైన మొత్తం 204 పింఛన్లలో అత్యధికంగా 119 వితంతు పింఛన్లు ఉన్నాయి. అదేవిధంగా 47 దివ్యాంగ పింఛన్లు, వివాహమైన ఒంటరి మహిళలకు 18, అవివాహిత ఒంటరి మహిళలకు 2, గీత కార్మికులకు 18 పింఛన్లు మంజూరయ్యాయి. చేనేత కార్మికులకు సంబంధించి పింఛన్లు మంజూరు కాలేదు.
గ్రామాల వారీగా పరిశీలిస్తే సెట్టిపల్లికి 34, ఆకుతోటపల్లికి 31, మంగలపల్లికి 27, రామనూతులకు 17, చింతలపల్లికి 17, మెడిగడ్డకు 15, పోలేపల్లికి 12, సీతారాంనగర్‌కు 11, కోనాపూర్‌కు 11, సింగంపల్లికి 10, చెన్నంపల్లికి 7, శంకర్‌కొండ తండాకు 6, కొత్తకుంట తండాకు 6 పింఛన్లు మంజూరయ్యాయి. నూతనంగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. అర్హులైన మరికొందరికి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. శనివారం జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ కార్డులు అందజేయను న్నారు.

సోనియా గాంధీ జీవిత స్మృతుల పుస్తకం అందుకోవడం ఆనందంగా ఉంది

కేశంపేట మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హర్షం

కేశంపేట నవంబర్ 13 (ప్రజా జ్యోతి):



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ రచించిన జీవిత స్మృతుల పుస్తకం 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' తన చేతికి చేరడంతో కేశంపేట మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ పుస్తకం కోసం ఎంతోకాలంగా ఎదురుచూ స్తున్నానని, ఎట్టకేలకు తన చేతుల్లోకి రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.ప్రేమ, త్యాగం, సహనం, పట్టుదల, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా అధిగమించే మనోనిబ్బరం వంటి విలువైన అంశాలను ఈ పుస్తకం ద్వారా తెలుసుకోవ చ్చని పేర్కొన్నారు. సోనియా గాంధీ వ్యక్తిగత అనుభవాలు, కుటుంబ అనుబంధాలు, భారతదేశంతో ఆమెకు ఉన్న అనుబంధం, జీవిత ప్రయాణంలోని అనేక మలుపులను తెలుసుకునేందుకు ఈ పుస్తకం మంచి అవకాశమని అభిప్రాయపడ్డారు.పుస్తకంలోని ప్రతి పేజీ నుంచి ఎన్నో జీవిత పాఠాలు, స్ఫూర్తిదాయకమైన ఆలోచనలు తెలుసుకోవాలనే ఆసక్తితో ఈ రాత్రి నుంచే పుస్తక పఠనం ప్రారంభించనున్నట్లు విశాల శ్రవణ్ రెడ్డి వెల్లడించారు. ఈ పుస్తకం కేవలం జీవిత స్మృతుల సమాహారం మాత్రమే కాకుండా ప్రేమ, అనుబంధం, త్యాగం, మానవీయ విలువలను పరిచయం చేసే ఒక ప్రయాణమని ఆమె పేర్కొన్నారు.

నార్సింగి సర్కిల్-45లో 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ప్రారంభం

మొదటి రోజు లక్ష్మీప్రియ కాలనీ, హనుమాన్ నగర్‌లో విస్తృత తనిఖీలు

పాల్గొన్న అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి

రాజేంద్రనగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు నార్సింగి సర్కిల్-45 పరిధిలో 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ప్రారంభమైంది. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు నార్సింగి పరిధిలోని లక్ష్మీప్రియ కాలనీ మరియు హనుమాన్ నగర్ ప్రాంతాలను అధికారులు సందర్శించారు. పేరుకుపోయిన చెత్త, చెత్త పేరుకుపోయే ప్రదేశాలుమరియు ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్తను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈ కార్యక్రమాన్ని అడిషనల్ కమిషనర్ (శానిటేషన్) వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుప రచాలని, పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని,జివిపిలు మరియు ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందికి అధికారులు సూచనలు చేశారు.ప్ర జలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా అందించి పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

గ్రామాల అభివృద్ధి యే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

విద్యారంగంలో మార్పులు

జుంటుపల్లి, అగ్గనూరు లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభో త్సవాలు

అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు

తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల నవంబర్ 13 ప్రజా జ్యోతి:
గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండల పరిధిలోని జుంటుపల్లి అగ్గనూరు గ్రామాలలో 50 లక్షల 90 వేల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలన్నీ అభివృద్ధి జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు సిసి రోడ్లు మురుగు కాలువలు పనులు జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో



విద్యార్థులకు ఉదయం పూట అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. మధ్యాహ్నం మధ్యాహ్నం భోజన పథకం నాణ్యతయుతంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కొనసాగాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థుల పై శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అగ్గనూరు పాఠశాల లాగే మిగతా పాఠశాలలు ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. పాఠశాలలను తాను స్వయంగా పర్యవేక్షిస్తా నని తెలిపారు. అనంతరం లక్ష్మీనారాయణ పూర్ అంగనూరు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, యాలాల పిఎసిఎస్ అనిల్ కుమార్ గుప్తా మండల తాసిల్దార్ గాయత్రి, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ రెడ్డి మాజీ పీఎస్సీ ఎస్ చైర్మన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం సురేందర్ రెడ్డిమండల పార్టీ అధ్యక్షుడు



మహిపాల్, ఉప సర్పంచ్ సంగం అధ్యక్షులు వెంకటయ్య సాగర్, పి ఏసి ఎస్ డైరెక్టర్ గాండ్ల వీరేశం అగనూరు భీమయ్యతాం డూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు, డైరెక్టర్లు మంగలి మల్లయ్య, గ్రామ సర్పంచులు శ్రీవాణి, మంజుల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హామీ

కీలక పదవులు పొందిన జర్నలిస్టులకు ఎమ్మెల్యే ఘన సన్మానం

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నూతన కార్యవర్గానికి నేతల అభినందనల వెల్లువ

బషీరాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి:
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



హామీ ఇచ్చారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై సంబంధిత ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతానని పేర్కొన్నారు.శుక్రవారం తాండూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గంలో కీలక పదవులు పొందిన జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్ష డిగా ఎన్నికైన బషీరాబాద్ సాక్షి విలేకరి బి. నర్సిములు, కోశాధికారిగా ఎన్నికైన పి. వెంకట్‌రెడ్డి, కార్యదర్శి రాంచందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏబీఎన్ నర్సిములు, కార్యవర్గ సభ్యులు వెంకటేశం (వాసు), శాంతకుమార్, బాబర్, కే. నర్సిములను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినం దించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు యూనియన్‌లో కీలక బాధ్యతలు లభించడం అభినందనీ యమన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులు జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల ఐక్యతను కాపాడుతూ, వారి సంక్షేమం కోసం సంఘటితంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ తాజా మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసచారి, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి, కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ మధులత శ్రీనివాసచారి, సర్ కన్వీనర్ కరణం పురుషో త్తంరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు శోభారాణి, బషీరాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తాండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగు, పెద్దేముల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లోంక నర్సిములు, ప్రభాకర్ గౌడ్ బషీరాబాద్ మండల రిపోర్టర్స్ వివిధ మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

రామంతపూర్ పెద్ద చెరువు నిర్వాసి తులకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభం

ఉప్పల్,నవంబర్ 13, (ప్రజాజ్యోతి):
రామంతపూర్ పెద్ద చెరువు లో గుడిసెలు వేసుకుని గత 30 సంవత్సరాలుగా జీవిస్తున్నటువంటి పేద బడుగు బలహీన వర్గాల వారికి రామంతపూర్ పెద్ద చెరువు సుందరీకరణలో భాగంగా వారి యొక్క గుడిసెలు తీసి వేస్తున్నందుకు గాను బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటం చేసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను ఒప్పించి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్తో చర్చించి, గృహ నిర్మాణ అధికారు





లకు మెప్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 34 మంది నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేయించిన ఘనత ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, పేద బడుగు,బలహీన వర్గాల నాయకుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కే దక్కిందని, 34 మంది గుడిసె వాసులకు ఇండ్లు కల్పించిన భాగ్యప్రదాత ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ చేతుల మీదుగా గృహప్రవేశం చేసుకోవడం జరిగింది. . దీన్ని పురస్కరించుకొని శుక్రవారం మల్లాపూర్ లోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కట్టినటువంటి గృహ సముదాయాలలో 34 మంది నిర్వాసితులకు ఇంటి తాళాలు ఇప్పించి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ గృహ ప్రవేశం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఇండ్లు పొందినటువంటి లబ్దిదారులు ఎంతో సంతోష పడుతూ జన్మ జన్మలకు మీకు రుణపడి ఉంటామని, మీరు మా కోసం చేసిన పోరాటపటిమా, ఎప్పటికీ మర్చిపోలేని విధంగా ఆపదొచ్చిన ,కష్టం వచ్చినా నష్టం వచ్చిన వర్షాలు వచ్చినా, అర్ధరాత్రి వేళలో మమ్ములను పలకరిస్తూ కలియ తిరుగుతూ బియ్యం ఉప్పు పప్పు మిగతా నిత్యవసర వస్తువులను వస్త్రాలను పంపిణీ చేసిన ఘనత ఎన్ వి ఎస్ ప్రభాకర్ కు దక్కిందని కొనియాడడం జరిగింది. కరోనా సమయంలో ఆదుకున్న టువంటి మహా నాయకుడు అని ఎల్లవేళలా మాకు సహా సహకారాలు అందించి నటువంటి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ కు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ వైస్ చైర్మన్ గొరిగే కృష్ణ కి, ఎల్లవేళలా ఆదుకున్నటు వంటి హబ్సిగూడ బిజెపి సీనియర్ నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్కు జిల్లాల రవీందర్ రెడ్డి గారికి పోతగాని గోపాల్ గౌడ్ కి శ్రీనివాస్ శర్మ కు మహంకాళి లక్ష్మణ్, కు , రావుల బాలకృష్ణ గౌడ్ కు , బాలచందర్ కు స్రవంతి తదితరులకు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మల్లాపూర్ ,నాచారం సీనియర్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

అధికార అండతో అక్రమ షెడ్ల దందా

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో రోజురోజుకు పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు

మాజీ కార్పొరేటర్లు, వారి తనయుల అండదండలతోనే దందా అని ఆరోపణలు

"అంతా మేమే చూసుకుంటాం" అంటూ నిర్మాణదారులకు భరోసా

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తక్షణమే స్పందించాలని స్థానికుల డిమాండ్

బోడుప్పల్,నవంబర్13,(ప్రజాజ్యోతి):
బోడుప్పల్ సర్కిల్,మేడిపల్లి డివిజన్ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు రోజురోజుకు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతు న్నాయి. మున్సిపల్ అధికారులకు వచ్చిన సెలవు రోజులను ఆసరాగా చేసుకుని,ఎటువంటి అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో షెడ్లను నిర్మిస్తున్నారు.

మాజీ కార్పొరేటర్లు,వారి తనయుల అండదండలతోనే.?
బోడుప్పల్ సర్కిల్ వ్యాప్తంగా సాగుతున్న ఈ అక్రమ నిర్మాణాల వెనుక కొందరు మాజీ కార్పొరేటర్లు,వారి తనయుల హస్తం ఉన్నట్లు స్థానికంగా బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ వ్యాపారాలు, ఇతర వాణిజ్య అవసరాల కోసం నిర్మిస్తున్న ఈ షెడ్ల యజమానుల నుండి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. "అధికారుల నుండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అంతా మేమే చూసుకుంటాం" అంటూ మాజీ కార్పొరేటర్ల తనయులు నిర్మాణదారులకు పూర్తి స్థాయిలో అభయం ఇస్తుండటం తో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.

"మల్కాజ్గిరి కమిషనర్ దృష్టి సారించాలి"
ఒకవైపు అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా, స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై తీవ్ర విమర్శలువ్యక్తమవుతున్నాయిరా



జకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తు న్నారని ప్రజలు మండిపడుతున్నారు.ఇప్పటికైన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వెలిసిన అక్రమ షెడ్లపై సమగ్ర విచారణ జరిపించి,వాటిని కూల్చివేయడం తో పాటు అక్రమాలకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన కుల సంఘాల ప్రతినిధులు

కుత్బుల్లాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి)



కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి నివాసంలో పలువురు కుల సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యల పరిష్కారానికి వినతిపత్రాలు అందజేశారు. అదేవిధంగా పలు వివాహ శుభకార్యాలు, కార్తీక వనభోజనాలకు ఆహ్వానించారు. జగద్గిరిగుట్టలో జరగనున్న 17వ సదర్ సమ్మేళన మహోత్సవం, కుత్బుల్లాపూర్ శెట్టిబలిజ కార్తీక వనభోజన మహోత్సవానికి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు అందజేశారు.



బీరప్పగడ్డ డివిజన్‌లో అభివృద్ధి పనులకు మోక్షం

ఇంద్రానగర్, జాహిద్ నగర్ కాలనీల్లో రూ.80 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం

ఉప్పల్ , నవంబర్13, (ప్రజాజ్యోతి):
బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో బాబా కిరాణా షాప్ వద్ద, అలాగే జాహిద్ నగర్ కాలనీలో పూర్తిగా దెబ్బతిన్న రోడ్ల సమస్యను గుర్తించిన బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి ,ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి ఇంద్రానగర్ కాలనీ రోడ్డు నిర్మాణానికి రూ.26 లక్షలు, జాహిద్ నగర్ కాలనీ రోడ్డు నిర్మాణానికి రూ.54 లక్షలు, మొత్తం రూ.80 లక్షల నిధులను మంజూరు చేయించారు.మంజూరైన ఈ అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి.కాల నీవాసులు కొబ్బరికాయలు కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో పలువురు వచ్చి కొబ్బరికాయలు కొట్టి వెళ్లారే తప్ప పనులు ప్రారంభం కాలేదని, కానీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆకిటి ఆగం రెడ్డిప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించేలా కృషి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులకు కాలనీవా



సులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజాజ్ జగన్నాథ్ గౌడ్,మేడ్చల్, మల్కాజిగిరి డీసీసీ నాయకులు బొట్టు రాజేష్, టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి సందీప్ భూషణ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పల్లె రమేష్ అభయాం జనేయ స్వామి దేవస్థానం ధర్మకర్త తాడి సుశీల, సోనూ గౌడ్, శేఖర్, ఎస్సీ సెల్ నాయకులు జంగయ్య, బీరప్పగడ్డ డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీత, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వరి, సంపూర్ణ, మైనారిటీ డివిజన్ అధ్యక్షులు ఫహీమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ విష్ణు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కాలేషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిలు, సుబ్బారావు, రమేష్, గిరి, విజయ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు

డిసెంబర్ 12న ఉద్యోగుల భారీ ర్యాలీకి తరలిరావాలి

కరీంనగర్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):
ఉద్యోగుల సమస్యలు, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో నిర్వహించిన జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన మాట్లాడారు.
డిసెంబర్ 12న ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ ర్యాలీకి జిల్లా నుంచి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని



కోరారు. ఈ సందర్భంగా ర్యాలీ పోస్టర్‌ను విడుదల చేశారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ పీఆర్సీ నివేదికను త్వరగా తెప్పించి నూతన పీఆర్సీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.
ఎన్‌హెచ్‌ఎస్ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉద్యోగుల నుంచి ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేశారు. అదనపు డబ్బులు వసూలు చేసే ఆసుపత్రుల వివరాలను సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణ్‌రావు, కోశాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్‌రావుతో పాటు వివిధ మండలాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ ముందస్తు వేడుకలు!

ఎండపల్లి, నవంబర్ 13, ప్రజా జ్యోతి:
భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న నిర్వహించే బాలల దినోత్సవాన్ని ఎండపల్లి మండల కేంద్రంలోని





ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మారం సునీత, జలంధర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ ప్రాధాన్యాన్ని వివరించారు. అనంతరం అదే పాఠశాలకు చెందిన విద్యార్థి గౌరీ లక్షిత్ వర్మ జన్మదినాన్ని పురస్కరించుకుని వారి తండ్రి,గౌరీ చిరంజీవి ముందస్తుగా విద్యార్థులకు,విద్యార్థి చేత గ్రామ సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి,ఉపాధ్యాయుల సమక్షంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కొమురయ్య , ఉపాధ్యాయులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంక్షేమ సంఘం అభివృద్ధికి ఎంపీ వంశీకృష్ణ భరోసా!

ఎండపల్లి, నవంబర్ 13, ప్రజా జ్యోతి
మండలంలోని గుళ్లకోట గ్రామ గౌడ సంక్షేమ సంఘం అభివృద్ధికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రూ.10 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేశారు. గౌడ సంఘంలో



నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామానికి రావాల్సిందిగా సంఘం నాయకులు ఎంపీని ఆహ్వానించారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ఎంపీ గుళ్లకోట గ్రామానికి చేరుకుని గౌడ సంక్షేమ సంఘ నాయకులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ గోడ, అసంపూర్తి ఫంక్షన్ హాల్ పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో వారిని కోరారు. వెంటనే స్పందించిన ఎంపీ రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తూ సంబంధిత లేఖపై సంతకం చేసి సంఘం సభ్యులకు అందజేశారు. రానున్న రోజుల్లో గౌడ కులస్తుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయడంపై గౌడ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీనీ శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొల్లపెల్లి సత్యం గౌడ్,గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు,యువత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఎస్సైగా నరేష్ కుమార్

సూరంపేట రాబరీ కేసు ఛేదన..
శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతిభకు గుర్తింపు

కొడిమ్యాల,నవంబర్ 13,(ప్రజాజ్యోతి):
కొడిమ్యాల పోలీస్‌స్టేషన్ ఎస్సై ఏ. నరేశ్ కుమార్‌కు జిల్లా స్థాయిలో ఉత్తమ సబ్‌ఇన్‌స్పెక్టర్ అవార్డు లభించింది. ఇటీవల సూరంపేట గ్రామంలో జరిగిన రాబరీ కేసును అత్యంత వేగంగా ఛేదించడంతో పాటు, పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఎస్సై నరేష్ కుమార్‌ను అభినందించారు.



అభివృద్ధి పనులకు ఎంపీ వంశీకృష్ణ భూమి పూజలు

అజయ్ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ వంశీకృష్ణకు ఘన స్వాగతం

ధర్మారం (ప్రజా జ్యోతి న్యూస్):
ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపల్లి పార్లమెంట్



సభ్యులు గడ్డం వంశీకృష్ణ భూమి పూజలు నిర్వహించారు.ధర్మారం గ్రామంలో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు, ఎర్రగుంటపల్లి గ్రామంలోని దుర్గామాత ఆలయం వద్ద ఎంపీ నిధులతో నిర్మించనున్న రీడింగ్ రూమ్ పనులకు భూమి పూజ చేశారు. అలాగే నర్సింగాపూర్ గ్రామంలో ఎంపీ నిధులతో సుమారు రూ.12 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, బోర్‌వెల్ పనులకు శంకుస్థాపన చేశారు.మొదటగా నర్సింగాపూర్ గ్రామంలోని పురాతన శివాలయాన్ని ఎంపీ వంశీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏఎంసీ మాజీ డైరెక్టర్ బద్దం గంగారెడ్డి తల్లి ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నర్సింగాపూర్ చౌరస్తాలోని ఛత్రపతి శివాజీ విగ్రహం అభివృద్ధికి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.పత్తిపాక గ్రామంలోని యువశక్తి యూత్ కార్యాలయాన్ని ఎంపీ సందర్శించారు. యూత్ వ్యవస్థాపకుడు రేషవేణి మహేష్‌ను కలిసి యువశక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో యువశక్తి యూత్ సభ్యులు సాధిస్తున్న పురోగతిని అభినందించారు. గ్రామంలో లైబ్రరీ, ఓపెన్ జిమ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని యూత్ సభ్యులు కోరగా, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు, అంచనాలు తయారుచేసి పంపించాలని ఎంపీ సూచించారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణను మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాడె సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బద్దం లింగారెడ్డి, బద్దం సుధాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ బద్దం సత్యనారాయణ రెడ్డి,వార్డు సభ్యులు గుండేటి రాజేశం, చల్ల గంగారెడ్డి, చల్ల రమేష్, పుట్ట శంకర్, మెర్జ సతీష్, కాంపల్లి అజయ్, తొర్తి రేణుక, గోడుగు ఎల్లయ్య, నర్సింగాపూర్,పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షులు అరుకంతం స్వామిరెడ్డి, బైరి వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు బద్దం నరసింహారెడ్డి, కోయడ రవీందర్ గౌడ్,నాయకులు స్వర్గం భూమేష్,బొజ్జ మహిపాల్, బద్దం మహేందర్ రెడ్డి, అన్నడి నాగేందర్ రెడ్డి, కనకట్ల సత్తయ్య, అన్నడి నర్సింహారెడ్డి,గుండేటి రమేష్,బద్దం తిరుపతి రెడ్డి, కోల శ్రీనివాస్,సిరికొండ మహేందర్, బత్తిని కంకయ్య, శివాజీ యూత్ సభ్యులు, యువశక్తి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రబీ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

వరి సాగుకు బదులుగా ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రోత్సాహం – రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

జగిత్యాల, నవంబర్ 13, ప్రజాజ్యోతి:
రబీ 2026–27 సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని నేపథ్యంలో వరి సాగును నివారించి, ఉద్యాన పంటలు, పండ్లు, కూరగాయలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు, సూక్ష్మ సేద్యంపై రైతులకు అవగాహన కల్పిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.
శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్యాశాఖ, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, VBGRAMG పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సమీక్షించారు.
జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, పంటల వైవిధ్యీకరణ, ఖరీఫ్ పంటల ఉత్పాదకత పెంపు, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రైవేటు మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు కనీస మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధంగా ఉంచి, రైతుల వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలి:
పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరును ఎఫ్‌ఆర్ఎస్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు కనీసం 90 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల



అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ అభ్యసన వేదికలను వినియోగించుకోవాలని తెలిపారు.

పాఠశాలల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి:
రూసా 2.0, పీఎం ఉషా పథకాల కింద మంజూరైన 41 పనుల్లో 8 పూర్తయ్యాయని, మిగిలిన 33 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.
మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్ల వ్యయంతో చేపట్టిన 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, రూ.1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని సూచించారు.

సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ప్రాధాన్యత:
ప్రభుత్వ అభివృద్ధి పనులు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిధులను కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉంచామని, అవసరమైతే అదనపు నిధులు కూడా మంజూరు చేస్తామని తెలిపారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు:
గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కల సమస్యను సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలని సూచించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వీధి కుక్కలను గుర్తించి నిబంధనల ప్రకారం పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.

నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత:
పథకం కింద నీటి సంరక్షణ నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలని, గ్రామాల్లో కాలువలను శుభ్రం చేసి అవసరమైన పనులను పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, యెల్లంపల్లి కాలువల నెట్‌వర్క్ స్టేజ్–2లో ప్యాకేజీ 1, 2, 3లతో పాటు కాళికోట



సూరమ్మ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు జారీ చేశామని, ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని సీఎస్‌కు వివరించారు.

పెండింగ్ సాగునీటి పనులు త్వరగా పూర్తి చేయాలి:
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించి, అవసరమైన సమన్వయంతో పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారులకు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్

రూ.3.50 కోట్ల రహదారిపై గ్రామస్థులతో కలిసి బైక్ ప్రయాణం

ఈ నెల 29న అలుగునూర్‌లో దీక్షా దివస్ సభ.. హాజరుకానున్న కేటీఆర్

కరీంనగర్ రూరల్,నవంబర్ 13,(ప్రజాజ్యోతి):
మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శుక్రవారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మండలంలోని



చామన్‌పల్లి,చర్లబూత్కూర్,మొగ్దుమ్ పూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల సమస్యలపై ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు.అనంతరం రూ.3.50 కోట్లతో నిర్మించిన రహదారిపై గ్రామస్థులతో కలిసి బైక్ నడిపారు. ఈ నెల 29న అలుగునూర్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్ సభ ఏర్పాట్లను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి...:
కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్‌పల్లి, చర్లబూత్కూర్, మొగ్దంపూర్ గ్రామాల్లో ఐకేపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గంగుల కమలాకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి, ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రైస్ మిల్లర్లు నేరుగా గ్రామాలకు వచ్చి రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తుండటంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాక తగ్గుతోందన్నారు.బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ ధాన్యానికి రూ.3,100 వరకు ధర లభిస్తుంటే.. ప్రభుత్వ కొనుగోలు ధర రూ.2,900 మాత్రమే ఉండటంతో రైతులు ప్రభుత్వ కేంద్రాలకు ఎందుకు వస్తారని ప్రశ్నించారు.బహిరంగ మార్కెట్ ధరకు సమానంగా ప్రభుత్వం చెల్లిస్తే రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకొస్తారని పేర్కొన్నారు.హమాలీ ఖర్చులు, తాలు, తరుగు పేరుతో రైతులపై అదనపు భారం పడకుండా చూడాలని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. ఈసారి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు కేవలం 25 నుంచి 30 శాతం ధాన్యం మాత్రమే వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.రాష్ట్రంలో పండిన ధాన్యం రాష్ట్ర అవసరాలకే ఉపయోగపడేలా పౌరసరఫరాల శాఖ ద్వారా కొనుగోళ్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

:రూ.3.50 కోట్ల రహదారిపై బైక్ నడిపిన ఎమ్మెల్యే..
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గంగుల కమలాకర్ మంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేక చొరవతో చర్లబూత్కూర్ నుంచి ప్రశాంత్‌నగర్ మీదుగా దుబ్బపల్లి వరకు రూ.3.50 కోట్లతో నిర్మించిన రహదారి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.రహదారి నిర్మాణం పూర్తికావడంతో తమ ప్రయాణ కష్టాలు తీరాయని స్థానిక గ్రామాల ప్రజలు



హర్షం వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలకు వెళ్తున్న గంగుల కమలాకర్‌కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నూతన రహదారిపై గ్రామస్థులతో కలిసి ఆయన స్వయంగా బైక్ నడిపారు. రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించినందుకు కృతజ్ఞతగా కాలనీవాసులు ఆయనను సత్కరించారు.జై తెలంగాణ.. జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు.

అలుగునూర్‌లో దీక్షా దివస్ సభకు సన్నాహాలు..:
ఈ నెల 29న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అలుగునూర్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై గంగుల కమలాకర్ ప్రత్యేక దృష్టి సారించారు.సభ నిర్వహించనున్న ప్రాంగణాన్ని పార్టీ ముఖ్య నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో సభా ప్రాంగణం,వేదిక,వాహనాల పార్కింగ్,నాయకులు,కార్యకర్తలు,ప్రజల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయించారు.ఈ పరిశీలనలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణరావు,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు,నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్,మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి,పీఏ సీఎస్ చైర్మన్ పెండ్యాల శ్యాం సుందర్ రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుని సాహిత్య నీరాజనం.. 'నీలకంఠ శతకం' సమర్పణ!

భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు.. ఆరు నెలల శ్రమతో రచించిన శతక గ్రంథం అందజేత

వేములవాడ,నవంబర్,13:ప్రజాజ్యోతి:
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో ఓ భక్తుడు తన సాహిత్య భక్తిని





చాటుకున్నారు. రాజన్న ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, గత ఆరు నెలలుగా తాను రచించిన 'నీలకంఠ శతకం' గ్రంథాన్ని స్వామివారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రాళ్ల రామన్నపేట గ్రామానికి చెందిన సింగిరెడ్డి రాజిరెడ్డి గతంలో 'సింగిరెడ్డి శతకం', 'రామ శతకం'లను రచించారు. తాజాగా సమాజంలోని వాస్తవాలను కళ్ళకు కడుతూ, స్వామివారికి తన అంతరంగాన్ని విన్నవించుకునే రీతిలో తన మూడో రచనైన 'నీలకంఠ శతకం'ను పూర్తి చేసి ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు రాజిరెడ్డికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామివారి శేషవస్త్రం మరియు లడ్డు ప్రసాదాన్ని అందజేసి వారిని సత్కరించారు. స్వామివారిపై భక్తితో శతకాలు రచించి సమర్పించడం అభినందనీయమని పలువురు కొనియాడారు.

ప్రభుత్వ ఆస్తులు అంటే ఇంత నిర్లక్ష్యమా..!

- అధికారులు ప్రభుత్వ ఆస్తులను పట్టించుకోరా..?
- అడవిని తలపిస్తున్న తహసిల్దార్ నివాసం



సత్తుపల్లి నవంబర్13(ప్రజా జ్యోతి) పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి తాసిల్దార్ నివాసం కొన్ని సంవత్సరాల నుండి పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. రూ.. లక్షల విలువ చేసే ఆ భూమి,దాంట్లో ఉన్న ఇల్లు, రోడ్డు ప్రక్కనే ఉండటంతో ఏ ఒక్క అధికారి కూడా దాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎంతో విలువైనది తాసిల్దార్ ఉండటానికి ఉండే నివాసం చెట్టు,పుట్టలతో బూత్ బంగ్లా గా అడవిని తలపిస్తూ ఉంది. ప్రభుత్వ భూమి అని ఏ ఒక్క అధికారి కూడా దాని వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. చూసింది దగ్గర నుంచి పట్టించుకోవాలని,శుభ్రం చేయించాలని ఎందుకు వచ్చింది నాకు అంటూ ఎవరూ చూడటం లేదు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా ప్రభుత్వ భూమి అని గుర్తించి,దానిని శుభ్రం చేయించి తాసిల్దార్ నివాసానికైనా ఇస్తే బాగుంటుందని, లేదా ఖాళీగా ఉంచే దానికంటే ఐసిడిఎస్ కార్యాలయం అద్దె భవనంలో నడిపిస్తున్నారు, కనీసం దానికైనా ఇస్తే ప్రభుత్వానికి అద్దె డబ్బులు అయినా మిగులుతాయి. సొంత భూములు అయితే అలా ఎవరైనా ఉంచుతారా...? అనే క్వశ్చన్ మార్క్ పట్టణంలో ప్రతి ఒక్కరికి తావిస్తుంది. ఇకనుంచి పట్టించుకోని పరిశుభ్రం చేపిస్తే లక్షల భూమిని కాపాడిన వారు అవుతారని,పట్టణ వాసులు ఆవేదన చెందుతున్నారు. అప్పటి హయాంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రజలకు తాసిల్దార్ అందుబాటులో ఉండే విధంగా అక్కడ నివాస గృహాన్ని ఏర్పాటు చేసి ఇల్లు కట్టించారు. 2004 సంవత్సరం వరకు దాంట్లో మండల అధికారి ఉంటూ, బదిలీ కావడంతో అప్పటినుంచి దానిని పట్టించుకున్న నాథుడే లేడు. ఇకనైనా పట్టించుకోని లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని సత్తుపల్లి ప్రజలు వేడుకుంటున్నారు.

జిల్లాలో రూ.1,080 కోట్ల లింకేజీ రుణాలు లక్ష్యం

- గ్రామ సమాఖ్య భవనాలకు నిధుల కోరత లేదు
- ఉపాధి పనులు కొలతల ప్రకారమే కూలీ చెల్లించాలి
- విలేకర్ల సమావేశంలో డీఆర్డీఓ కొండపల్లి శ్రీరామ్



నేలకొండపల్లి, నవంబర్ 13 ప్రజా జ్యోతి: జిల్లాలో రూ.1,080 కోట్ల లింకేజీ రుణాలు చెల్లించేందుకు లక్ష్యం నిర్ణయించినట్లు డీఆర్డీఓ కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం లోని ఐకేపీ కార్యాలయం ను సందర్శించారు. సిబ్బంది తో లింకేజీ రుణాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లింకేజీ టార్గెట్ లో ఇప్పటి వరకు రూ.560 కోట్లు ను చెల్లించినట్లు తెలిపారు. త్వరలోనే మిగిలిన రూ.520 కోట్ల ను చెల్లించేందుకు ఏర్పాట్లు 'చేసినట్లు తెలిపారు. జిల్లాలో వీబీజీ రాంజీ పథకంలో ఉపాధి పనుల వద్ద కూలీలకు కొలతల ప్రకారమే వేతనాలు అందించాలని ఆదేశించారు. ఎవరైనా తప్పులు చేస్తే చేర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పని ప్రదేశంలో కనీసం నాలుగు గంటల పాటు పనులు చేయాలన్నారు. పని వద్ద జీపీఎస్ ఫోటోలు తీస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది కూలీల వేతనాలు ఎక్కువగా వేసినట్లు తెలితే వారి జీతాల నుంచి కట్ చేస్తామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా రోజు ప్రస్తుతం 2100 మంది కూలీలు వస్తున్నారని తెలిపారు. కూలీల హాజరు శాతంలో రాష్ట్రంలోనే 15 వ స్థానం లో ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రామ సమాఖ్య . పంచాయతీ భవననిర్మాణాలకు నిధుల కోరత లేదన్నారు. పని చేసిన వెంటనే బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. జిల్లాలో 490 వీవో భవనాలు, 103 గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. పని చేసిన వారికి ఇప్పటి వరకు రూ.9.20 కోట్ల ను చెల్లించినట్లు తెలిపారు. ఇంకుడు గుంటలు, సామూహిక ఇంకుడు గుంటలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఐకేపీ ఏపీయం కట్టా సురేందర్, సీసీ లు పెద్దపాక వెంకటేశ్వరరావు, పెరుగు మల్లయ్య, నాగేంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు

- పుట్టలో పాలు పోసి, పూజలు చేసిన భక్తులు



భద్రాచలం, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం పట్టణంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని అటవీశాఖ కార్యాలయ ఆవరణలో ఉన్న పుట్టల వద్ద మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజలు చేశారు. పుట్టల వద్ద నువ్వులు, బెల్లంతో తయారు చేసిన చిమ్మిడి, కోడిగుడ్లు, అరటిపండ్లు సమర్పించడంతోపాటు ఆవుపాలను పోసి నాగదేవతను ఆరాధించారు. తమ కుటుంబాలను ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చల్లగా చూడాలని ప్రార్థించారు. తెలిసో తెలియకో పాములకు హాని కలిగించి ఉంటే తమను క్షమించి, నాగదేవత శాంతించి కుటుంబ సభ్యులందరినీ కాపాడాలని వేడుకున్నారు. నాగుల చవితి సందర్భంగా పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది.

కిడ్నీ బాధితురాలికి అండగా శ్రీ నృసింహ సేవా వాహిని

- వైద్య చికిత్స కోసం రూ.15 వేల ఆర్థిక సాయం అందజేత



భద్రాచలం, నవంబర్ 3 (ప్రజా జ్యోతి): కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భద్రాచలానికి చెందిన అర్జునపూడి నవతకు శ్రీ నృసింహ సేవా వాహిని అండగా నిలిచింది. ఆమె వైద్య చికిత్స నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకుంది. శ్రీ గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో శ్రీ నృసింహ సేవా వాహిని ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బీజేపీ యువ నాయకుడు కుంజా సంతోష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక సేవలు అందించడంతోపాటు సామాజిక మాధ్యమాల ద్వారా ధర్మ సందేహాలకు సమాధానాలు అందిస్తున్న కృష్ణ చైతన్య స్వామి సేవలు అభినందనీయమన్నారు. మానవసేవే మాధవసేవ అనే ధర్మాన్ని ఆచరణలో చూపుతూ అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే భద్రాచలం పట్టణ అధ్యక్షుడు విజ్జగిరి రాజా కిరణ్, హరిబాబు, సాయి కౌశిక్, రాజేష్, శేఖర్, డిపో యూత్ సభ్యులు పండా అమృతరావు (అంబు), తాళ్ల నాగరాజు, శీలం నాగరాజు, సవలం వంశీ, తాళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి ఎంప్లాయిస్

అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాకవి కాళోజీ 24వ వర్ధంతి





ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్: 13 ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 24వ వర్ధంతిని పురస్కరించుకుని ఖమ్మంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ సాంస్కృతిక సారథి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాగి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు నందిగామ రాజ్ కుమార్ జానీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు సాహితీ సేవలను, ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ప్రజల భాషలో కవిత్వం "పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది" అంటూ తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. పండితుల భాషకు పరిమితమైన కవిత్వాన్ని సామాన్యుడి వాడుక భాషలోకి తీసుకొచ్చి, ప్రజల కష్టసుఖాలకు అక్షర రూపం ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. ఉద్యమాల ఊపిరి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన విమోచన పోరాటం నుండి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ఆయన తన కలం, గళంతో ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడ తన గొంతుకను వినిపించిన నికార్సయిన ప్రజాకవి కాళోజీ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు దేవిరెడ్డి విజయ్, గుంతేటి వీరభద్రం, జానపద రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, వి ఫైవ్ కేవీ , దాసరి శ్రీనివాస్, నరేందర్, అడ్వకేట్ కోలాటం శ్రీకాంత్, సాంస్కృతిక సారథి మిమిక్రీ భద్ర, మేడ ముత్తయ్య, ఎర్ర గంగాధర్ మెట్టు వెంకటేశ్వర్లు తదితర ఉద్యమకారులు, కళాకారులు ప్రజా సంఘాల వారు పాల్గొన్నారు.

అర్హులందరికీ "చేయూత"నిస్తాం..అండగా నిలుస్తాం..

- గత ప్రభుత్వ హయాంలో..పేదలు కాళ్లరిగేలా తిరిగినా, కళ్ళు కాయలు కాసేలా చూసినా కనికరించలేదు
- దీపావళి నాడు తీపి కబురు చెప్పాం.. ఇప్పుడు పల్లెల్లో పింఛన్ల పండుగ తీసుకొచ్చాం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లిలో 1,138 మంది నూతన పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ





నేలకొండపల్లి, నవంబర్ 13 ప్రజా జ్యోతి: ఒంటరి మహిళలు, వితంతువులు, గీత, చేనేత కార్మికుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా అందించాలని గొప్ప సంకల్పంతో మన ప్రజా ప్రభుత్వం చేయూత పథకం ద్వారా అర్హులందరికీ అండగా నిలుస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నేలకొండపల్లిలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో చేయూత పథకం కింద నూతనంగా 1,138 మందికి పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలోని 8 ఏళ్లలో కొత్త పింఛన్లు అనేదే ఇవ్వలేదని, కాళ్ళరిగేలా తిరిగినా, కళ్ళు కాయలు కాసేలా ఏళ్లుగా ఎదురుచూసినా వారు చలించలేదని, ఎన్నికలకు ముందు తన పర్యటనల్లో పేదల గోస చూసి ఆవేదన చెందానని మన ప్రజా ప్రభుత్వం వచ్చాక.. కొత్తగా పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. దీపావళి పండుగ రోజున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందికి ఇవ్వబోతున్నట్లు ప్రకటించి.. ఆచరణలోకి తెచ్చామని అన్నారు. గత పాలకులు కమీషన్ల కోసం లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టి.. కూలేశ్వరంగా మిగిల్చారని విమర్శించారు. ఇంకా అర్హులు ఉంటే.. కచ్చితంగా పింఛన్లు మంజూరు చేసి అండగా నిలుస్తామని, ఎవరూ అధైర్య పడొద్దని అభయమిచ్చారు.

నేలకొండపల్లి మండలంలో 1,138 మందికి కొత్త పింఛన్లు..

నెలకు రూ.30.16 లక్షల మేర ఆర్థిక భరోసా

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పథకం ద్వారా నేలకొండపల్లి మండలంలో కొత్తగా 1,138 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. వీరికి ప్రతినెలా మొత్తం రూ.30,16,208 పింఛను రూపంలో అందనుంది. నవంబర్ 13, 2026 నాటికి మండలంలో మంజూరైన కొత్త పింఛన్ల వివరాలను అధికారులు వెల్లడించారు.

వర్గాల వారీగా వివరాలు ఇలా..

దివ్యాంగులు -- 361 మంది (నెలకు రూ.14,49,776)
ఒంటరి మహిళలు -- 107 మంది (రూ.2,15,712)
గీత కార్మికులు -- 64 మంది(రూ.1,29,024)
చేనేత కార్మికులు -- ఇద్దరు(రూ.4,032)
వితంతువులు -- 604 మంది(రూ.12,17,664)

మొత్తంగా 1,138 మందికి నెలకు రూ.30.16 లక్షలకుపైగా పింఛన్ల రూపంలో ఆర్థిక సహాయం అందనుంది. దివ్యాంగులకు ఒక్కొక్కరికీ నెలకు రూ.4,016, మిగిలిన వర్గాలకు రూ.2,016 చొప్పున పింఛను మంజూరైనట్లు అధికారులు తెలిపారు. పాత పింఛన్లతో కలుపుకొని మొత్తం 9,428 మందికి నెలకు రూ.1,64,40,896 లబ్ధి చేకూరుతోందని వివరించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ, సీనియర్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, జరిపోతుల సత్యనారాయణ, తిగుళ్ళ భవాని చెరుకుపల్లి రాజేష్, కర్ల అశోక్, కడియాల నరేష్ పలువురు సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ప్రజా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పెన్షన్, జీపీఎఫ్, సర్వీస్ సమస్యల

సత్వర పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వర్క్‌షాప్‌లు

- అకౌంటెంట్ జనరల్ నావల్ కిషోర్
- ఉమ్మడి జిల్లా పెన్షన్, జీపీఎఫ్ అదాలత్, వర్క్ షాప్‌లో పాల్గొన్న అకౌంటెంట్ జనరల్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఉద్యోగుల పెన్షన్, జీపీఎఫ్, సర్వీస్ సమస్యల సత్వర పరిష్కారానికి జిల్లాల వ్యాప్తంగా ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నట్లు అకౌంటెంట్ జనరల్ వి.ఎం.వి. నావల్ కిషోర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగుల పెన్షన్, జీపీఎఫ్, ఇతర సర్వీస్ సంబంధిత అంశాలపై ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నిర్వహించిన అదాలత్, వర్క్ షాప్ లో అకౌంటెంట్ జనరల్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అకౌంటెంట్ జనరల్ నావల్ కిషోర్ మాట్లాడుతూ, ట్రెజరీ శాఖ ద్వారా అకౌంటెంట్ జనరల్ ఆఫీస్, ట్రెజరీల నుండి ఫైనాన్షియల్ అకౌంట్లు, ప్రొవిజన్ అకౌంట్లు, స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగుల జీపీఎఫ్, పెన్షన్ ఆమోదించబడతాయన్నారు. పెన్షన్ ఆమోదాలు డిస్చార్జ్ చేయాలంటే, రాష్ట్ర ప్రభుత్వం అందించే సమాచారం, రికార్డులు ముఖ్యమని తెలిపారు. అకౌంట్లు, పెన్షన్ ప్రపోజల్స్,జీపీఎఫ్ అప్లికేషన్స్‌కు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత డీడీవో ఆఫీసుల ద్వారా వస్తాయని తెలిపారు.పనిని బాగా,ఎఫిషియెంట్‌గా చేయడానికి, అకౌంట్స్‌లో అక్యూరసీ, కరెక్ట్‌నెస్ ఉండాలని తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత అప్లికేషన్స్ అన్నీ కరెక్ట్ ఫామ్‌లో, కరెక్ట్ టైమ్‌కి రావాలని, ఇది స్టేట్ గవర్నమెంట్ ఆఫీసులు, డీడీవోలు చేయాలని అన్నారు .ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఇంటర్‌ప్రిటేషన్ అవసరమయ్యే రూల్స్ చాలా ఉంటాయని, వేర్వేరు ఆఫీసులు వాటిని వేర్వేరుగా ఇంటర్‌ప్రిట్ చేస్తుంటాయని తెలిపారు.హౌవిధ ఆఫీసుల నుండి వచ్చే వేర్వేరు ఇంటర్‌ప్రిటేషన్స్‌ను పరిశీలించి, ఏ ఇంటర్‌ప్రిటేషన్ తీసుకోవాలనే స్పష్టమైన డైరెక్షన్ ఇవ్వడానికి ఈ వర్క్‌షాప్ ప్రారంభించబడిందని వివరించారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పెన్షనర్లకు మరింత మెరుగ్గా సహాయపడాలని, కొద్ది సంవత్సరాలలో అందరూ పెన్షనర్స్ అవుతారు కాబట్టి పెన్షనర్ల కోసం ఒక మంచి సిస్టమ్‌ను తయారు చేద్దామని సూచించారు.ట్రెజరీల పనితీరును మెరుగుపరచడానికి, అక్కడ జరిగే చిన్నపాటి పొరపాట్లను సరిదిద్దడానికి ట్రెజరీల తనిఖీ ఒక ముఖ్యమైన భాగమని తెలిపారు. ట్రెజరీల పనితీరును మెరుగుపరిచేందుకు ఆడిట్,తనిఖీల పారాలను అందించి,వాటికి తగినట్లుగా స్పందిస్తే అకౌంట్లు మరింత మెరుగవుతాయని అన్నారు. వర్క్‌షాప్‌లో భాగంగా ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలు అన్నీ అడ్రస్ చేసి, వాటికి ఫైండ్ అవుట్ రెసల్యూషన్ అందించడం జరుగుతుందని అన్నారు. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్, అందరు స్టేక్‌హోల్డర్స్ ఈ వర్క్‌షాప్ విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వ శాఖల్లో సేవనందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పట్ల పూర్తి గౌరవంతో వ్యవహరించాలని, వారి సమస్యలను సానుకూల దృక్పథంతో సత్వరం పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల పెన్షన్, జీపీఎఫ్, ఇతర సర్వీస్ సంబంధిత అంశాలు సాధారణంగా కొద్దిగా సంక్లిష్టంగా ఉంటాయని, వాటిని సులభతరం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.నిన్నటి వరకు పదవుల్లో ఉన్న అధికారులను ఎలాగైతే గౌరవించామో, రిటైర్మెంట్ తర్వాత కూడా అదే గౌరవాన్ని ఇస్తూ వారిని చిన్నచూపు చూడకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. కనీసం 20 నుండి 30-40 సంవత్సరాలు సుదీర్ఘ సేవ చేసి రిటైర్ అయిన తర్వాత, ఏ చిన్న సమస్య ఎదురైనా వారు ఇబ్బంది పడకుండా చూడాలని, వారిని స్వయంగా ఆహ్వానించి గైడెన్స్ ఇవ్వడం ద్వారా ఎంతో సంతోషపడతారని తెలిపారు.హౌతరచూ విడివిడిగా కరస్పాండెన్స్ చేయడం, మళ్లీ మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరగడం వంటి ఇబ్బందులను నివారించడానికి జిల్లా వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ప్రత్యేక వర్క్‌షాప్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వర్క్‌షాప్‌ల ద్వారా సమస్యలను అక్కడికక్కడే అర్థం చేసుకొని, అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపించడం వల్ల అధికారులకు, ఉద్యోగులకు కూడా సమయం ఆదా అవుతుందని అన్నారు .చాలా సందర్భాలలో బిల్లుల ఆమోదంలో వివిధ రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ వర్క్‌షాప్‌ల ద్వారా బిల్లుల ఆమోద ప్రక్రియపై కూడా స్పష్టత ఇస్తే పనులు సులభమవుతాయని తెలిపారు.పాలసీ సంబంధిత అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.హౌచిన్న చిన్న ఇబ్బందులు, నిబంధనల ఇంటర్‌ప్రెటేషన్ సమస్యలను సరిగ్గా స్ట్రూటినైజ్ చేసుకోవడానికి ఈ వర్క్‌షాప్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని, రేపు మనం కూడా రిటైర్ అయ్యాక ఇదే పరిస్థితి ఉంటుందని భావించి అధికారులందరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని కోరారు.హౌడీడీఓ లు అందరూ ఈ వర్క్‌షాప్‌లకు పూర్తి శ్రద్ధ కనబరిచి, అన్ని విషయాలు అవగతం చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ లు ఎం.నరేష్ కుమార్, కె. శశిధర్,ఖమ్మం ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ వై. శ్రీనివాస రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ జె. మీనాక్షి, ఉభయ జిల్లాల వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉప కోశాధికారులు మోదుగు వేలాద్రి,ప్రసన్న కుమార్, నాగేంద్ర కుమారి, శారదా, కృష్ణారావు, సారధి, సునీల్,శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు, సైదులు, రఫియా సుల్తానా,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖజానా కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అసోంలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

అందులో చిక్కుకుని మరణించారు. మృతుల్లో ఇద్దరు మహిళలతో పాటు కళాశాల నుంచి తిరిగి వస్తున్న పలువురు విద్యార్థులు కూడా ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం కోహోరా మోడల్ ఆసుపత్రికి తరలించారు. బాధితుల్లో చాలామంది కళాశాల విద్యార్థులని, వారు తరగతులు ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని సివిల్ ఆసుపత్రులతో పాటు జోర్హాట్ మెడికల్ కాలేజీకి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, వారి ఆచూకీని గుర్తించే పనిలో ఉన్నామని గోలాఘాట్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తెలిపారు. రాత్రి సమయంలోనే గోలాఘాట్‌లోని షహీద్ కుశాల్ కోన్వార్ సివిల్ ఆసుపత్రిలో ప్రత్యేక లైట్లు ఏర్పాటు చేసి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు అదనపు జిల్లా కమిషనర్ జింటూ బోరా వెల్లడించారు. ఘటనాస్థలంలోనే 15 మంది ప్రాణాలు కోల్పోగా, ఆసుపత్రికి తరలించేలోపే



అధికారులు తెలిపారు. మినీ బస్సు జోర్హాట్ నుంచి నాగావ్ వైపు వెళుతుండగా, కంటైనర్ ట్రక్కు అప్పర్ అస్సాం వైపు వెళ్తోందని పేర్కొన్నారు. అయితే, బస్సులో ఎంతమంది ప్రయాణిస్తున్నారనేది కచ్చితంగా తెలియకపోయినప్పటికీ, సుమారు 35 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం అందుతోందని చెప్పారు. క్షతగాత్రులను కోహోరా మోడల్ ఆసుపత్రికి తరలించామని, తీవ్రంగా గాయపడిన వారిని బొకాఖాట్, గోలాఘాట్‌లోని ఆసుపత్రులకు, జోర్హాట్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. పార్క్ సమీపంలో ఉన్న వేగ నియంత్రణ నిబంధనలను ఉల్లంఘిస్తూ మినీ బస్సు అతివేగంగా వెళ్లడం వల్లే డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ట్రక్కును ఢీకొట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మరోవైపు సమాచారం అందుకున్న వెంటనే గోలాఘాట్ ఎస్పీ స్వప్ననీల్ డెకా, స్థానిక ఎమ్మెల్యే, అస్సాం పంచాయతీరాజ్ శాఖ మంత్రి అతుల్ బోరా ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. తొమ్మిది అంబులెన్సుల ద్వారా క్షతగాత్రులను కోహోరా మోడల్ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉన్న వారిని మెరుగైన వైద్యం కోసం బొకాఖాట్, గోలాఘాట్ మరికొందరు మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుల సంఖ్యపై ఇంకా స్పష్టమైన సమాచారం రాలేదు. నిబంధనలను ఉల్లంఘించి పార్క్ సమీపంలో బస్సు అతి వేగంతో వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ట్రక్కును ఢీకొట్టి ఉంటాడని భావిస్తున్నారు. ఈ ఘోర ప్రమాదంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఎక్స్ వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కజిరంగాలో జరిగిన ఈ విషాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఇంతటి భారీ ప్రాణనష్టం రాష్ట్రాన్ని కుదిపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మీయులను కోల్పోయిన ప్రతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఈ కష్ట సమయంలో అస్సాం రాష్ట్రం మొత్తం వారికి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు ఎలాంటి ఆలస్యం లేకుండా అత్యుత్తమ వైద్య చికిత్స అందించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మంత్రి అతుల్ బోరా స్వయంగా ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, బాధిత కుటుంబాలకు మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

పిల్లల సమస్యల పరిష్కారా నికి ప్రత్యేకంగా 'పిల్లల ప్రజా వాణి'

ఈ నెల 16న కలెక్టరేట్‌లో ప్రజావాణి

పిల్లలు, తల్లిదండ్రులు తమ సమస్యలను నేరుగా తెలి యజేయవచ్చు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి)

పిల్లల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారా నికి ప్రత్యేక చర్యలు చేపడు తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరి రక్షణ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ సోమవా రం ఉదయం 10:30 గంట ల నుంచి కలెక్టరేట్‌లోని కా న్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేకంగా 'పిల్లల ప్రజావాణి' కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు



వెల్లడించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమా నికి సంబంధించిన ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి కి సత్వర పరిష్కారం చూ పించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా సంర క్షణ అవసరమైన పిల్లలు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు, దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చే సుకోవాలని సూచించారు. విద్య, వైద్యం, పోషకాహా రం, బాల కార్మికత్వం, బా ల్యవివాహాలు, బాలల భి క్షాటన, వేధింపులు తదితర సమస్యలపై బాధితులు త మ అర్జీలను నేరుగా అధికా రులకు సమర్పించవచ్చని తెలిపారు. పిల్లల సమస్య లను అత్యంత ప్రాధాన్యత తో పరిగణనలోకి తీసుకొని, సంబంధిత శాఖల అధికారు ల సమన్వయంతో పరిష్కా రానికి చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తి గోప్యంగా ఉంచుతా మని, పిల్లల భద్రత, సంక్షే మం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. బాలలపై ఎ లాంటి వేధింపులు జరిగినా, వారి హక్కులకు భంగం క లిగినా నిర్భయంగా అధికా రుల దృష్టికి తీసుకురావా లని సూచించారు. అత్యవ సర పరిస్థితుల్లో పిల్లల సహా యం కోసం ఉచిత చైల్డ్ హె ల్ప్‌లైన్ నంబర్ 1098ను సంప్రదించాలని కలెక్టర్ కో రారు. ఈ కార్యక్రమంలో స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జెడ్పీ సీఈవో ర వి, డీఆర్డీఏ అధికారి రవీం దర్ రాథోడ్, డీపీవో రమేష్, పీడీ మెప్మా రాజు, డీసీపీవో రాజేంద్రప్రసాద్, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, స్వచ్ఛంద సం స్థల ప్రతినిధులు తదితరు లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

ప్రజాప్రతినిధులు, అధికారులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచన

జిల్లా పరిషత్ నూతన భవనంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 13(ప్రజా జ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు





సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ నూతన భవనంలో అధికారిక కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయ ప్రహరీ గోడ, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్సీ సీడీపీ, జిల్లా పరిషత్ ఎస్ఎంజీ నిధుల ద్వారా మొత్తం రూ.72 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో ప్రజాప్రతినిధుల సూచనలు, అధికారుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని స్పష్టం చేశారు. నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్‌లను స్పీకర్ శాలువాలతో సత్కరించి వారి చాంబర్లలో ఆసీనులను గావించారు. ఈ కార్య క్రమంలో శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వికారాబాద్ ఏఎంసీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మల్లేషం, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్-2026 ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

రెండో ఎడిషన్‌లో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక పరిణామాలు, ప్రజాస్వామ్య పరిరక్షణ, అంతర్జాతీయ సహకారం, ఏఐ, వాతావరణ మార్పులు వంటి అంశాలు ప్రధాన ఎజెండాగా నిలిచాయి. వివిధ దేశాలకు చెందిన రాజకీయ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రధానులు, మాజీ మంత్రులు, గవర్నర్లు, ఎంపీలు, రాయబారులు, విధాన నిర్ణేతలు, మేధావులు, సామాజికవేత్తలు ఈ వేదికగా తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానాన్ని అంతర్జాతీయ ప్రతినిధులకు పరిచయం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ పేరుతో ప్రత్యేక చర్చలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు పట్టణీకరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై చర్చ జరిగింది. ఈ ప్యానల్‌లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. పట్టణీకరణ, భవిష్యత్ అవసరాలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలు చర్చకు వచ్చాయి. ఫ్యూచర్ సిటీ ప్రణాళికలను మంత్రి ఆవిష్కరించారు. 'ఆర్థిక న్యాయం' అంశంపై జరిగిన మరో ప్యానల్ చర్చలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక అసమానతలు, అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందాల్సిన అవసరం, సమాన అవకాశాల కల్పన వంటి అంశాలపై చర్చించారు. మూడో అంశంగా జరిగిన సామాజిక న్యాయంపై ప్యానల్ చర్చలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం అమలు తీరు, బీసీలతోపాటు వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించాల్సిన అవసరంపై చర్చించారు. నాలుగో ప్యానల్‌గా జరిగిన సంక్షేమం అంశంపై చర్చలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి



అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వారి సామాజిక ఆర్థిక అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు.

సమ్మిట్‌పై రాజకీయం

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ గాంధీతోపాటు.. పలువురు ముఖ్యనేతలు పాల్గొని ప్రసంగం చేయనున్నారు. కాగా.. భారత్ సమ్మిట్ పై బీజేపీ, బీఆర్ఎస్



విమర్శలు గుప్పించాయి. కాగా.. భారత్ సమ్మిట్‌పై కిషన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ సొమ్ముతో పార్టీ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారంటూ ప్రశ్నించారు. భారత్ సమ్మిట్ కాదు.. భారత వ్యతిరేక సమ్మిట్ అన్నారు. భారత అభివృద్ధి, రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేసే కుట్ర జరుగుతుందని.. మోదీపై తప్పుడు ఆరోపణలకు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. భారత్ వ్యతిరేక శక్తుల కోసమే రాహుల్ పనిచేస్తున్నాని.. ఆయన విజన్ ఏంటో చెప్పాలన్నారు. దేశంలో పెట్టుబడులను అడ్డుకునేందుకే భారత్ సమ్మిట్.. నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలపై రాహుల్ మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ తీరుతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ హైదరాబాద్ పర్యటనపై కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. నిరుద్యోగ విద్యార్థుల గొంతు నులిమినప్పుడు ఏమయ్యారు, లగచర్ల ఘటనపై ఎందుకు స్పందించలేదంటూ రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. గిరిజన మహిళలను అవమానించినప్పుడు చలనం లేదు, హైడ్రాతో ఇళ్లు కూలుస్తుంటే ఢిల్లీలో నిద్రపోతున్నారా అని అడిగారు. హెచ్‌సీయూ భూముల్లో చెట్ల నరికివేతపై.. కేబీఆర్ పార్కు విధ్వంసంపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. దీ=నా ఎమ్మెల్యేల చేరికలపై ఎందుకు స్పందించలేదో సమాధానం చెప్పాలన్నారు. మహిళా ప్రజాప్రతినిధులపై దాడులు జరిగినా, రైతులు, నేత కార్మికులు ఆత్మహత్యలపై మాట్లాడేందుకు సమయం లేదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వఅవినీతిపై కాంగ్రెస్ నేతలే మాట్లాడుతున్నారని, తెలంగాణ ప్రజల సొమ్ముతో ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల ప్రశ్నలకు జవాబు చెప్పే ధైర్యముందా అని అడిగారు. భారత్ సమ్మిట్‌పై బీజేపీ, బీఆర్ఎస్ నుంచి వస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు మంత్రులు. భారత్ సమ్మిట్‌ను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యం, సమాజం, శాంతి కోసమే భారత్ సమ్మిట్ జరుపుతున్నామని చెప్పారు. హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గిగ్ వర్కర్లకు ఏం చేసేది అనేది రేపు రాహుల్ చెబుతరని మంత్రులు పేర్కొన్నారు. నిత్యం విందులు, వినోదాల్లో తిరిగే వారికి భారత్ సమ్మిట్ అలాగే కనిపిస్తుందని.. ప్రజాస్వామ్యం, సమాజం, శాంతి కోసమే భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలది రాహుల్‌గాంధీ స్థాయి కాదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాహుల్‌గాంధీ కాపాడుతున్నారని.. దేశాన్ని ఐక్యంగా ఉంచుతున్నందుకే.. బీజేపీ వాళ్లు భయపడుతున్నారని పొన్నం పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలని పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు.

నీటి లభ్యతకు అనుగుణం గా రబీ పంటల సాగు ప్రణా ళిక రూపొందించాలి

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13,(ప్రజా జ్యోతి)

రాబోయే రబీ 2026-27 సీ జన్‌లో ప్రాజెక్టుల్లో నీటి ల భ్యతను దృష్టిలో ఉంచుకు ని పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి సం జయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి, ఉ ద్యాన పంటలు, ఆయిల్ పా మ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతుల ను ప్రోత్సహించాలని సూ చించారు. శుక్రవారం హైద రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీ డియో కాన్ఫరెన్స్‌లో వ్యవ సాయ ప్రణాళిక, ధాన్యం కొ నుగోళ్లు, విద్యాశాఖ, విద్యా మౌలిక సదుపాయాలు, భూ సేకరణ, వీధి కుక్కల నియం త్రణ, విబి-జి రామ్ జి పను ల పురోగతిపై సీఎస్ సమీ క్షించారు. జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా కలెక్టరేట్ నుంచి ఈ స మావేశంలో పాల్గొన్నారు. రైతులకు నీటి లభ్యతను బట్టి పంటల ఎంపికపై అవ గాహన కల్పించాలని, పంట ల వైవిధ్యీకరణతో పాటు సూక్ష్మ సేద్య పద్ధతులను ప్రోత్సహించాలని సీఎస్ సూచించారు. రైతు ఐడీ న మోదు, కస్టమ్ హైరింగ్ కేం ద్రాల ఏర్పాటు, ఖరీఫ్ ఉ త్పాదకత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ధా న్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రై వేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించిన రైతులకు సై తం కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.5 00 బోనస్ అందేలా చూడా లని ఆదేశించారు. కొనుగో లు కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసి రైతుల వివరాల నమోదు పూర్తి చేయాలన్నా రు. ప్రభుత్వ పాఠశాలల్లో వి ద్యార్థుల హాజరును ఎఫ్ ఆర్ ఎస్ విధానం ద్వారా ప ర్యవేక్షిస్తూ కనీసం 90 శాతా నికి పెంచాలని సూచించా రు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుదలకు డిజిటల్ అభ్యసన వేదికల ను వినియోగించుకోవా ల న్నారు. రూసా 2.0, పీఎం ఉషా, సమగ్ర శిక్ష అభియా న్, పీఎం శ్రీ పథకాల కింద చేపట్టిన పనులను వేగవం తం చేసి, మంజూరైన నిధు లను పూర్తిస్థాయిలో విని యోగించుకోవాలని తెలి పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 11 వేల కోట్లతో చేపట్టిన 87 యంగ్ ఇండియా రెసిడెన్షి యల్ పాఠశాలల నిర్మాణ పనులను, రూ.1,108 కోట్ల తో మంజూరైన 115 తెలం గాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించా రు. సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని, అ భివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. వీధి కుక్కల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, జనసంచా రం అధికంగా ఉండే ప్రాం తాల్లో కుక్కలను గుర్తించి ని బంధనల ప్రకారం పున రా వాస కేంద్రాలకు తరలిం చాలనిసూచించారు. విబిజిరామ్ జి పథకం కింద నీటి సం రక్షణ, భూగర్భ జలాల పెం పునకు దోహదపడే పనుల కు ప్రాధాన్యత ఇవ్వాలని, కాలువల శుభ్రతతో పాటు ఇతర పనులను సకాలంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదే శించారు.

220 కోట్లతో ఆటోనగర్ కాలనీలు

మొదటిపేజీ తరువాయి..

నగరంలోని 4 వేర్వేరు ప్రాంతాల్లో రూ. 220 కోట్ల వ్యయంతో ఆటోనగర్ కాలనీల పేరుతో వీటిని నిర్మించనున్నారు. బండ్లగూడ, పేట్ బషీర్‌బాగ్, గంధంగూడ, జల్ పల్లి లక్ష్మీగూడ ప్రాంతాల్లో తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఈ గృహ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఒక్కో ప్రాంతంలో 500 చొప్పున మొత్తం నాలుగు ప్రాంతాల్లో కలిపి 2,000 ఎల్ఐజీ ఫ్లాట్లను ప్రభుత్వం నిర్మించనుంది. ఇదివరకే క్యూర్ పరిధిలో అల్పాదాయ కుటుంబాల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్ల పథకానికి సంబంధించిన విధివిధానాలు, అర్హత ప్రమాణాలు, కేటాయింపు ప్రక్రియ ఈ ఆటోనగర్ కాలనీలకు వర్తిస్తాయని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నగర పాలక సంస్థల్లో (కార్పొరేషన్లలో) ఇందిరమ్మ టవర్ల పేరుతో అపార్ట్‌మెంట్లను నిర్మించి, కేవలం రూ.3.50 లక్షలకే ఫ్లాట్లను కేటాయించనుంది. తొలి విడతలో వరంగల్, నల్లగొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్ సహా 5 కార్పొరేషన్ల పరిధిలో 2,400 ఫ్లాట్ల నిర్మాణానికి హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. లబ్ధిదారులు ఈ రూ.3.50 లక్షలను నాలుగు విడతలుగా ప్రభుత్వానికి చెల్లించే వెసులుబాటు కల్పిస్తున్నారు. మంజూరు సమయంలో రూ.1 లక్ష, ఆర్‌సీసీ నిర్మాణ దశలో రూ.1 లక్ష, ఫినిషింగ్ పనులప్పుడు రూ.1 లక్ష, ఫ్లాట్ కేటాయింపు సమయంలో మిగిలిన రూ.50 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఆసక్తి గలవారు మీ-సేవా కేంద్రాల్లో ఆధార్ నంబర్‌తో రూ.100 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. టోకెన్ అడ్వాన్స్‌గా రూ.10 వేలు కట్టాల్సి ఉండగా, లక్కీడ్రాలో ఫ్లాట్ రానివారికి ఆ మొత్తం తిరిగి చెల్లిస్తారు. దరఖాస్తుదారులకు కార్పొరేషన్ పరిధిలో సొంతిల్లు ఉండకూడదు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల్లోపు ఉండాలి. కేటాయించిన ఫ్లాట్‌ను పదేళ్ల వరకు విక్రయించడం, అద్దెకు ఇవ్వడం లేదా బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం నిషేధం. ఫ్లాట్ పొందిన వారికి అన్‌డివైడెడ్ షేర్ కింద స్థలం ఉచితంగా లభిస్తుంది.

ఆర్టీసీ ప్రయాణికులకు బంపర్ ఆఫర్

మొదటిపేజీ తరువాయి..

ఆర్థికంగా ఎంతో ఊరటనివ్వనుంది. ఈ నూతన నిర్ణయాల ప్రకారం, నెలవారీ సీజన్ టికెట్ల జారీకి ఇప్పటివరకు ఉన్న దూర పరిమితిని టీజీఎస్ ఆర్టీసీ పూర్తిగా తొలగించింది. నిర్దేశించిన రూట్, ఛార్జీల నిబంధనలకు లోబడి, ప్రయాణికులు ఇకపై ఎలాంటి దూర పరిమితి లేకుండా నెలవారీ సీజన్ టికెట్లను పొందవచ్చు. పాస్ ధరలను మరింత తగ్గించే క్రమంలో టోల్ ప్లాజా ఛార్జీలను ప్రస్తుతం ఉన్న 25 రోజులకు బదులుగా కేవలం 20 రోజులకు మాత్రమే లెక్కిస్తారు. సాధారణ ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ ఎంపికను అందించేందుకు డీలక్స్ నెలవారీ సీజన్ టికెట్లను ఆర్టీసీ తీసుకొస్తుంది. ఈ పాస్‌లు 'ఇ-డీలక్స్' సర్వీసులలో ప్రయాణానికి కూడా చెల్లుబాటు అవుతాయని అధికారులు తెలిపారు. ఇక నెలవారీ సీజన్ టికెట్ హోల్డర్లకు ప్రత్యేక ప్రయోజనంగా హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్ నగరాల్లో నడిచే అన్ని కేటగిరీల సిటీ బస్సు సర్వీసులలో ఆదివారాల్లో సైతం ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కల్పించారు. ఈ సౌకర్యం గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ సర్వీసులకు, ఇతర ప్రభుత్వ సెలవు దినాలకు మాత్రం వర్తించదు. ప్రయాణ సౌలభ్యం కోసం 'కాంబి టికెట్' సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చారు. దీని కింద ప్రతి ప్రయాణానికి అదనంగా రూ.20 చెల్లించి కాంబి టికెట్



తీసుకోవడం ద్వారా పల్లెవెలుగు మంత్లీ సీజన్ టికెట్ హోల్డర్స్ ఎక్స్‌ప్రెస్, ఇ-ఎక్స్‌ప్రెస్ బస్సులలోనూ, అలాగే ఎక్స్‌ప్రెస్ ఎంఎస్‌టీ హోల్డర్లు డీలక్స్, ఇ-డీలక్స్ బస్సులలోనూ ప్రయాణించవచ్చు. అయితే పల్లెవెలుగు పాస్‌దారులకు డీలక్స్ లేదా ఈ-డీలక్స్ బస్సులలో అనుమతి ఉండదని స్పష్టం చేశారు. తమకు నిర్దేశించిన రూట్ కాకుండా రాష్ట్రంలోని ఇతర మార్గాల్లో ప్రయాణించే సీజన్ టికెట్ హోల్డర్లకు సూపర్ లగ్జరీ, అంతకంటే పైస్థాయి కేటగిరీ బస్సుల బేసిక్ టికెట్ ఛార్జీపై 10 శాతం స్పెషల్ డిస్కౌంట్ లభిస్తుంది. దీర్ఘకాలిక పాస్‌లు తీసుకునే వారికి ప్రోత్సాహకంగా, 2 నెలల సీజన్ టికెట్ కొనుగోలు చేసే ప్రయాణికులకు అదనపు ఛార్జీలు లేకుండా అదనంగా 5 రోజుల వ్యాలిడిటీని, 3 నెలల సీజన్ టికెట్ తీసుకునే వారికి అదనంగా 10 రోజుల వ్యాలిడిటీని సంస్థ కల్పిస్తోంది. మహిళా ప్రయాణికులలో సీజన్ టికెట్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాయితీని ప్రవేశపెట్టింది. దీని కింద టోల్ ఛార్జీలతో సహా సీజన్ టికెట్ ఛార్జీలను ప్రస్తుతం ఉన్న 20 రోజులకు బదులుగా కేవలం 15 రోజులకు మాత్రమే లెక్కించనుండటంతో వారికి మనీ సేవల్ అవుతుంది. "టీజీఎస్ ఆర్టీసీతో ప్రయాణించండి - మరింత ఆదా చేయండి" అనే నినాదంతో కొత్త రాయితీలు, సౌకర్యాలు తీసుకొచ్చారు. వీటిని విద్యార్థులు, ఉద్యోగులు, నిత్య ప్రయాణికులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ సంస్థ వారిని కోరుతోంది. నవంబర్ 14 శనివారం నుంచి అందుబాటులోకి రానున్న ఈ సవరించిన ఎంఎస్‌టీ పథకాల ద్వారా సురక్షితమైన, పొదుపైన ప్రయాణాన్ని ఆస్వాదించాలని టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967